www.prajanaava.in
Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల : 5.00

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
✆ : 99484 33277 / 7288825681

Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 70 | శుక్రవారం | 23 ఆగస్టు 2024




# దోపిడీ దొంగలను నమ్మొద్దు



## పదేళ్లలో మీరిచ్చింది, పది నెలల్లో మేమిచ్చినదానిపై చర్చకు సిద్ధమా?

- ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాల్సి వస్తుందనే హరీశ్ డ్రామాలు
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు పార్టీకి 9 సీట్లు కూడా రావు
- సెబీ అక్రమాల గురించి ఎందుకు మాట్లాడడం లేదు?
- అదానీ అక్రమాస్తులపై జాయింట్ పార్లమెంట్ కమిటీ వేయాల్సిందే
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిమాండ్

**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:**

అదానీ వ్యవహారంపై, సెబీ చైర్మన్ అక్రమాలపై జేపీసీ వేయాలని డిమాండ్ చేస్తూ ఈడీ కార్యాలయం ఎదుట జరిగిన నిరసనల్లో ముఖ్యమంత్రితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ మోడీ, అమిత్ షా, అదానీ, అంబానీలు ఈ నలుగురు కలిసి దేశాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. దేశ సంపదను అప్పనంగా దోచుకున్న వారిని పక్కాగా జైలుకు పంపే వరకు పోరాడుతామన్నారు. అదానీ కుంభకోణంపై చట్ట సభల్లో సమాధానం ఇవ్వకుండా మోడీ పారిపోయారని, స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 2014 వరకు ప్రధానులు చేసిన అప్పు రూ.55వేల కోట్లు అయితే, ఈ పదకొండేళ్లలో ప్రధాని మోడీ చేసిన అప్పు లక్షా 15వేల కోట్లు అని, ఆ 16మంది

మిగతా 2 లో

> పదేళ్లు మిమ్మల్ని దోచుకుతిన్న బీఆర్ఎస్ దోపిడీ దొంగలను రైతులెవ్వరూ నమ్మొద్దని, పదేళ్లలో వాళ్లు ఇచ్చింది ఎంత, పది నెలల్లో మేం ఇచ్చింది ఎంత అన్నదానిపై చర్చకు సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాల్సి వస్తుందనే హరీశ్‌రావు డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు పార్టీకి 9 సీట్లు కూడా రావని రేవంత్ ఎద్దేవా చేశారు. సెబీ చైర్‌పర్సన్ అక్రమాలపై విచారణ జరిపించాలని, అదానీ అక్రమ ఆస్తులపై జాయింట్ పార్లమెంట్ కమిటీ వేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు.



3 లో..

## ఎమ్మెల్సీ కవితకు అస్వస్థత

ఎయిమ్స్‌కు తరలించిన జైలు అధికారులు



## తమిళ రాజకీయాల్లో నూతన అధ్యాయం

- పార్టీ జెండాను ఆవిష్కరించిన దళపతి
- 2026 అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగనున్న టీవీకే పార్టీ

7 లో..

## రాజన్న ఆలయంలో ఏసీబీ దాడులు

- అవినీతి, అక్రమాలపై ఫిర్యాదులతో ఆకస్మిక తనిఖీలు
- సరుకుల శాంపిల్లను సేకరించిన అధికారులు

5 లో..

## రేవంత్.. దమ్ముంటే సెక్యూరిటీ లేకుండా గ్రామాల్లోకి రావాలి

### రుణమాఫీ జరిగిందో.. లేదో అప్పుడు తెలుస్తది

- సీఎం సొంత గ్రామం కొండారెడ్డిపల్లిలో రైతు రుణమాఫీ పూర్తిగా కాలే
- ఇదే విషయమై సవాల్ చేస్తే సీఎం స్వీకరించలేదు
- అక్కడ నిజంగా రుణమాఫీ జరిగితే రాజకీయ సన్యాసం తీసుకుంటా
- ఆంక్షలు లేకుండా రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేయాల్సిందే
- చేవెళ్లలో ధర్నాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్ బ్యూరో/చేవెళ్ల, ప్రజానావ:**

రైతు రుణమాఫీ కోసం బీఆర్ఎస్ పోరుబాట పట్టింది. రేవంత్ సర్కార్ మెడలు వంచి ఎటువంటి ఆంక్షల్లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో గురువారం ధర్నా చేపట్టింది. రాష్ట్ర రైతాంగానికి బాసటగా నిలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పార్టీ శ్రేణులు కదంతొక్కారు. అన్ని మండల కేంద్రాల్లో రైతుల కలిసి పార్టీ కార్యకర్తలు ధర్నా చేపట్టారు. కొన్నిచోట్ల పోలీసులు అడ్డుకుంటున్నప్పటికీ నిరసన కొనసాగించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలుపుకోవాలని, రైతులందరికీ రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చే శారు. చేవెళ్లలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో కలసి కేటీఆర్‌ఆర్ ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్‌కు దమ్ముంటే ఎలాంటి సెక్యూరిటీ లేకుండా గ్రామాల్లోకి రావాలని సవాల్ విసిరారు. రుణమాఫీ జరిగిందో.. లేదో అప్పుడు తెలుస్తదన్నారు. రైతులందరికీ రుణమాఫీ అయ్యేదాకా కాంగ్రెస్‌ను వదిలిపెట్టమన్నారు. బీఆర్ఎస్ అంటే భారత రాష్ట్ర సమితి మాత్రమే కాదని.. భారత రైతు సమితి కూడా అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని.. అంతం కాదన్నారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను వెండపడుతామని హెచ్చరించారు. రైతు రుణమాఫీ అని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నశించాలని, సీఎం డౌన్ డౌన్ అంటూ కేటీఆర్ నినదించారు. మూడు రోజుల క్రితం నర్కోడా గ్రామానికి వెళ్లానని.. గ్రామాల్లో ఇప్పుడు కళ తప్పిందని అక్కడి ప్రజలు అన్నారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. డిసెంబర్ 9 నాడు అధికారంలోకి రాగానే రైతు రుణమాఫీ చేస్తానని సోనియా గాంధీ విరీదా ఒట్టు వేసి చెప్పాడని రేవంత్ రెడ్డిపై

మిగతా 2 లో



# కేసీఆర్, హరీశ్ ఒత్తిడితోనే సంతకాలు

- డిజైన్లు డ్రాయింగ్‌లకు ఫైనల్ అప్రూవల్ ఇవ్వలేదు
- మేడిగడ్డ సహా బ్యారేజీల నిర్వహణ సరిగ్గాలేదు
- ప్రతి డిజైన్‌లో ఎల్‌అండ్‌టీ సంస్థ పాల్గొంది
- జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ ఎదుట ఈఎన్సీ నరేందర్‌రెడ్డి

**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:**

కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల విషయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, హరీశ్‌రావు ఒత్తిడి తెచ్చారని సీడీవో విశ్రాంత ఈఎన్సీ నరేందర్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్, హరీశ్‌రావుతో పాటు ఉన్నతాధికారులు డిజైన్లు త్వరగా ఆమోదించాలని తమను ఒత్తిడికి గురిచేశా రని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలపై విచారణ చేస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చేపట్టిన విచారణలో భాగంగా గురువారం కమిషన్ ముందు మాజీ ఈఎన్సీ మురళీధర్‌తో పాటు సీడీవో మాజీ ఈఎన్సీ నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషన్ ముందు నరేందర్‌రెడ్డి పలు కీలక అంశాలను ప్రస్తావించారు.

### సరిదిద్దే అవకాశమున్నా స్పందించలేదు..

బ్యారేజీలు నిర్మించాల్సిన ప్రాంతాలకు అనుగుణంగానే డిజైన్లు రూపొందించామని సీడీవో మాజీ ఈఎన్సీ నరేందర్ రెడ్డి కమిషన్‌కు వివరించారు. సీడబ్ల్యూసీకి పంపిన తర్వాత కూడా డిజైన్లలో కొన్ని మార్పులు జరిగాయని వెల్లడించారు. బ్యారేజీల నిర్వహణ సరిగా లేదని, మేడిగడ్డ ఘటన తర్వాత కూడా సరిదిద్దే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. సరిదిద్దే అవకాశం ఉన్నా తగిన రీతిలో వారు స్పందించలేదని తెలిపారు. డిజైన్లు, డ్రాయింగ్‌లకు ఫైనల్ అప్రూవల్‌కు మొదటగా సీడీవో స్థాయిలో తాను సంతకం చేయలేదని నరేందర్‌రెడ్డి కమిషన్ ముందు వెల్లడించారు. మాజీ సీఎం కేసీఆర్, హరీశ్‌రావు, ఉన్నతాధికారుల ఒత్తిడి వల్ల సంతకాలు చేశానని తెలిపారు.

మిగతా 2 లో

# క్రైమ్ సీన్ మొత్తం మార్చేశారు

### బాధితురాలి దహన సంస్కారాలు పూర్తయిన తర్వాత ఎఫ్ఐఆర్

- ఆత్మహత్య చిత్రీకరించి కేసును తప్పుదోవపట్టించే ప్రయత్నం
- కోల్‌కతా హత్యాచార ఘటనపై సీబీఐ స్టేటస్‌కో రిపోర్ట్
- దర్యాప్తు సవాల్‌గా మారిందని వెల్లడి
- ఆప్, మర్డర్ కేసును కప్పిపుచ్చే యత్నం
- సుప్రీంకు కీలక వివరాలు వెల్లడించిన సీబీఐ
- కోల్‌కతా పోలీసుల తీరుపై సుప్రీం సీరియస్

7 లో..




**న్యూఢిల్లీ:** కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీలో వైద్యురాలిపై హత్యాచార ఘటన ను సుప్రీంకోర్టు సుమోటోగా విచారిస్తోంది. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన సీబీఐ గురువారం కోర్టుకు స్టేటస్ రిపోర్ట్ సమర్పించింది. ఇందులో కీలక విషయాలను న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది. తాము వెళ్లేసరికి క్రైమ్ సీన్ మొత్తాన్ని మార్చేశారని ఆరోపించింది. 'ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసిన ఐదు రోజుల తర్వాత దర్యాప్తును సీబీఐకి అప్పగించారు. దీంతో ఇప్పుడు దర్యాప్తు సవాల్‌గా మారింది. మేం ఐదు రోజుల తర్వాత ఘటన జరిగిన ఆసుపత్రికి వెళ్లేసరికి క్రైమ్ సీన్‌ను మార్చినట్లు గుర్తించాం. ఇక బాధితురాలి దహన సంస్కారాలు పూర్తిచేసిన తర్వాత అర్ధరాత్రి సమయంలో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం దిగ్భ్రాంతికరం. తొలుత ఆమెది ఆత్మహత్య అని కుటుంబసభ్యులకు సమాచారమిచ్చి కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. ఈ ఘటనలో వాస్తవాలను కప్పిపుచ్చుతున్నారని అనుమానించిన బాధితురాలి సహోద్యోగులు వీడియోగ్రఫీకి పట్టుబట్టారు. దీంతో అప్పుడు పోస్ట్‌మార్టం ను వీడియో తీశారు' అని సీబీఐ కోర్టుకు వివరించింది.

# జనవరి నుంచి సన్న బియ్యం

- రాష్ట్రమంతటా సబ్సిడీ ధరలకు గోధుమలు
- అక్రమాలకు పాల్పడితే డీలర్‌షిప్‌లు రద్దు
- త్వరలో 1629 డీలర్ షిప్‌ల భర్తీ
- రాష్ట్రస్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశంలో ఉత్తమ్
- హాజరైన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి
- చౌక బియ్యం నాణ్యతపై అసంతృప్తి

2 లో..





# తప్పు ఎవరు చేసినా వదిలేది లేదు

- అచ్యుతాపురం ఫార్మా పరిశ్రమలో జరిగిన ఘటనపై ఉన్నత స్థాయి విచారణ కమిటీ
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు
- మృతుల కుటుంబాలకు రూ.కోటి ఆర్థిక సాయం ప్రకటన

2 లో..

# దోపిడీ దొంగలను నమ్మొద్దు

(మొదటిపేజీ తరువాయి)

ప్రధానులు చేసిన అప్పు కంటే మోడీ రెండింతలు అప్పులు చేశారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

### ఆ నలుగురు దేశాన్ని చెరబట్టారు

అదానీ వ్యవహారాన్ని చట్టసభల్లో రాహుల్ గాంధీ బయటపెట్టారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. అదానీ వ్యవహారంపై జేపీసీ వేయాలని డిమాండ్ చేశామని, అందుకే అన్ని ఈడీ కార్యాలయాల వద్ద ధర్నా చేయాలని ఏఐసీసీ ఆదేశించిందన్నారు. వర్సిటీలు, ప్రాజెక్టులను మొదలుపెట్టిన దార్శనిక ప్రధాని నెహ్రూ అని, ఇందిరాగాంధీ భూ సంస్కరణలు ప్రవేశపెట్టి బలహీన వర్గాలకు భూములు పంచారని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ తెచ్చిన సాంకేతిక విప్లవం వల్లే ఐటీ అభివృద్ధి సాధ్యమైందన్నారు. పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తెచ్చి ప్రపంచానికే మార్గదర్శకంగా నిలిచారని రేవంత్ గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం దేశాన్ని మోడీ, అమిత్ షా, అదానీ, అంబానీలు చెరబట్టారని విమర్శించారు. స్వాతంత్ర పోరాటం కోసం గుజరాత్ నుంచి గాంధీ, వల్లభాయ్ పటేల్‌లు వచ్చారని ఆ ఇద్దరినీ చూసి దేశం గర్విస్తుందని, అదే గుజరాత్ నుంచి మోడీ, అమిత్ షాలు బయలు దేరారని ఈ ఇద్దరు దేశ సంపదను లూటీ చేస్తున్నారన్నారన్నారు. హిండెన్ బర్గ్ సంస్థ అదానీ అక్రమాలపై ఆధారాలు కూడా బయటపెట్టిందని, మోడీ, అదానీ కలిసి దేశాన్ని దోచుకుంటున్నారని ప్రజల ఆస్తులు కాజేస్తున్నారని రాహుల్ గాంధీ ఎప్పుడో చెప్పారని, అలా అడిగినందుకు ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేశారని రేవంత్ ఆరోపించారు.

### ఎవరు అడ్డుకుంటారో చూస్తాం

సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. దీనిని ఎవరైనా అడ్డుకోవాలని ప్రయత్నిస్తే వీపులు పగుల్తాయని హెచ్చరించారు. బీఆర్ఎస్ నేతలు గత పదేళ్లలో తెలంగాణ విగ్రహాన్ని ఎందుకు పెట్టలేదని మండి పడ్డారు. తల్లి సోనియమ్మ జన్మదినం డిసెంబర్ 9న సచివాలయం లోపల తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసి తామే తెలంగాణ తల్లికి నిజమైన వారసులమని నిరూపించుకుంటామన్నారు. ఉద్యోగం ఊడిన తరువాత బీఆర్ఎస్ వాళ్లకు తెలంగాణ తల్లిపై ప్రేమ పుట్టుకొచ్చిందని వ్యాఖ్యానించారు. రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఈ సన్నాసులను నమ్ముకొని రైతులు రోడ్డెక్కొద్దని, ఈ ప్రభుత్వం ఉన్నదే మీ కోసమని, మీ సమస్యల పరిష్కారం కోసమని సీఎం పేర్కొన్నారు. సెబీ అక్రమాల గురించి కేసీఆర్, కేటీఆర్‌లు ఎందుకు మాట్లాడడడం లేదని ప్రశ్నించారు. ప్రధాని మోడీపై కొట్లాడతామన్న సన్నాసులు ఏమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిండెన్‌బర్గ్ అంశంలో బీఆర్ఎస్ విధానం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీని సంతోష పెట్టేందుకే శంషాబాద్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుకు రాజీవ్ పేరు తొలగిస్తామంటున్నారని సీఎం ధ్వజమెత్తారు.

### రైతుల ఖాతాల్లో రూ.18 వేల కోట్లు..

ఏ రైతుకు రుణమాఫీ కాకున్నా, కలెక్టర్ కార్యాలయంలో కౌంటర్ పెట్టామని సీఎం రేవంత్ తెలిపారు. రూ.18 వేల కోట్లు రైతుల ఖాతాలో వేశామని, కేటీఆర్ ఇకనైనా తప్పుడు మాటలు మానుకోవాలని, తమది ప్రజా పాలన అని, రైతులకు, ప్రజలకు అందుబాటులో ఉన్నామని ఆయన తెలిపారు. రోజు తాము 18 గంటలు ప్రజల మధ్యనే ఉంటున్నామని, బీఆర్ఎస్ నాయకులకు ధర్నా చేయాల్సిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. కాకుల లెక్క, గద్దల లెక్క పీక్కుతున్నది బీఆర్ఎస్ నాయకులేనని సీఎం ఆరోపించారు.

# కోళ్ల పరిశ్రమ సమస్యలు పరిష్కరిస్తాం

## ఫౌల్ట్రీ ప్రతినిధులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా

**ఖైరతాబాద్, ప్రజానావ:** రాష్ట్రంలో కోళ్ల పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫౌల్ట్రీ సంఘాల ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. గురువారం తెలంగాణ ఫౌల్ట్రీ అసోసియేషన్ ప్రతినిధులు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి కోళ్ల పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. కోళ్ల పరిశ్రమ రంగం అభివృద్ధికి ప్రభుత్వం తగిన విధంగా సహాయ సహకారాలను అందించాలని కోరారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా వారానికి మూడు నుంచి నాలుగు గుడ్లను పంపిణీ చేయాలని కోరారు. పరిశ్రమకు విద్యుత్ టారీఫ్‌లో సబ్సిడీలు ఇవ్వాలని కోరారు. రాబోయే స్కిల్ యూనివర్సిటీలో ఫౌల్ట్రీరంగానికి సంబంధించిన కోర్సులను ప్రవేశపెట్టాలని కోరారు. అంతేకాకుండా నవంబర్ 27న జరగనున్న ఫౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్‌లో ముఖ్యఅతిధిగా పాల్గొనాలని ఆహ్వానించారు. ఫౌల్ట్రీ అసోసియేషన్ ప్రతినిదులు ప్రస్తావించిన అంశాలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. అన్ని సమస్యలు పరిశీలించి పరిష్కరించేందకు కృషి చేస్తామన్నారు. ఈ భేటీలో ఉదయ్‌సింగ్ బయాస్, చక్రధర్‌రావు శ్రీకాంత్ మంచాల, కాసర్ల మోహన్‌రెడ్డి, ఉప్పుల నరసింహరెడ్డి, డీ.రాఘవ రావు, కేజీ ఆనంద్, గుర్రం చంద్రశేఖర్‌రెడ్డి, డా.జీ.రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్.. దమ్ముంటే సెక్యూరిటీ లేకుండా

# గ్రామాల్లోకి రావాలి

(మొదటిపేజీ తరువాయి)

విమర్శలు గుప్పించారు. రైతుల రుణమాఫీ కావాలంటే రూ. 49 వేల కోట్లు ఖర్చు అవుతుందని బ్యాంకు అధికారులు చెప్పారన్నారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో దేవుల్ల మీద ఒట్టు పెట్టారని.. రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు. 'దేవుళ్లు కూడా రేవంత్ రెడ్డి ఎక్కడకి పోయాడని అడుగుతున్నారని తనద్కెన శ్కెలిలో సీఎంపై విరుచుకుపడ్డారు.

### డబ్బుల్లేకనే కొర్రీలు..

డబ్బులు లేక రైతు రుణమాఫీ విషయంలో కొర్రీలు పెట్టారని దుయ్యబట్టారు. రూ. 31 వేల కోట్లు అవసరమని కేబినెట్‌లో పెట్టారని.. బ్జడెట్‌లో చూస్తే రూ.26వేల కోట్లే పెట్టారని విమర్శించారు. ఇదే అంశంపై అసెంబ్లీలో తాము ప్రశ్నిస్తే తమ మైక్‌లు కట్ చేశారని కేటీఆర్ ఆరోపించారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి అసెంబ్లీలో జరిగిన అవమానంపైనా కేటీఆర్ మాట్లాడారు. 'అసెంబ్లీలో సబితక్క ఒక్క మాట అనలేదు. ఇంట్లో దోమలు కుడుతున్నాయి.. ఇంటి బయలకు పోతే కుక్కలు కరుస్తున్నాయి అని అసెంబ్లీలో మాట్లాడింది. అక్కలను నమ్ముకుంటే నీ బతుకు జూబ్లీ బస్టాండ్ అవుతుందని సబితమ్మను రేవంత్ టార్గెట్ చేశారు. నిండు శాసనసభలో అవమానించారు' అని సీఎం తీరును తూర్పారబట్టారు. రైతు రుణమాఫీ కాలేదని రైతులంతా ఇవాళ రేవంత్ రెడ్డి చావు డబ్బు కొడుతున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లిలో రైతు రుణమాఫీ పూర్తిగా కాలేదన్నారు. కొండారెడ్డిపల్లి రైతుల దగ్గరకు పోదామని తాను సవాల్ చేస్తే.. సవాల్‌ను సీఎం స్వీకరించలేదని ఎద్దేవా చేశారు. కొండారెడ్డిపల్లిలో రైతు రుణమాఫీ జరిగిందని రైతులు చెబితే తాను వెంటనే రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాల్ విసరారు. రూ. 7,500 కోట్లు మాత్రమే రైతు రుణమాఫీ జరిగిందని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క బ్యాంకర్లతో అంటున్నారని.. ఎటువంటి ఆంక్షలు లేకుండా రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేయాల్సిందేనని కేటీఆర్ డిమాండ్ చేశారు. రుణమాఫీ పూర్తిగా చేసేవరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

# జనవరి నుంచి సన్న బియ్యం

- రాష్ట్రమంతటా సబ్సిడీ ధరలకు గోధుమలు
- అక్రమాలకు పాల్పడితే డీలర్‌షిప్‌లు రద్దు
- త్వరలో 1629 డీలర్ షిప్‌ల భర్తీ
- రాష్ట్రస్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశంలో ఉత్తమ్
- హాజరైన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి
- చౌక బియ్యం నాణ్యతపై అసంతృప్తి



**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:** రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుదారులందరికీ జనవరి నుంచి సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. సచివాలయంలో గురువారం జరిగిన రాష్ట్ర స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానంలో ఈ పథకం అత్యంత కీలకమని ఉద్ఘాటించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖకు సంబంధించిన అంశాలపై ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షించారు. నాణ్యమైన బియ్యాన్ని వినియోగదారులకు అందించడంలో ప్రాధాన్యతను వివరించారు. అవసరమైన చోట సబ్సిడీ ధరలకు గోధుమలను సరఫరా చేయాలని కూడా అధికారులను ఆదేశించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యం పక్కదారి పట్టకుండా రేషన్ డీలర్లకు హెచ్చరించారు. రేషన్ డీలర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి వారికి ప్రోత్సాహకాలు అందజేస్తుందని హామీ ఇచ్చారు. అయితే పీడీఎస్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే సహించేది లేదని, డీలర్‌షిప్‌ను రద్దు చేయడమే కాకుండా జరిమానా కూడా విధిస్తామని అని ఆయన హెచ్చరించారు. పీడీఎస్ బియ్యం అక్రమ వ్యాపారం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

### నాణ్యతపై తనిఖీలు నిర్వహించాలి


మరో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కింద సరఫరా అవుతున్న బియ్యం నాణ్యత లోపించాయని, సరిపడా బియ్యం అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ ఈ సమస్యలను పరిష్కరించి పాఠశాలలు, హాస్టళ్లకు సరఫరా చేస్తున్న బియ్యం నాణ్యతలో గణనీయమైన మెరుగుదల ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న బియ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. లబ్ధిదారులకు నిర్ణీత పరిమాణం, ఉత్తమ నాణ్యత అందేలా తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో అంత్యోదయ కార్డుల సంఖ్యను పెంచే అవకాశాలను పరిశీలించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మహాలక్ష్మి పథకానికి సంబంధించి రూ.500కే గ్యాస్ సిలిండర్లు అందజేసేందుకు పౌర సరఫరాల శాఖకు విస్తృత ప్రచారం కల్పించాలని ఉత్తమ్ ఆదేశించారు. లబ్ధిదారులందరికీ మెసేజ్‌లు పంపి బెలూన్లు, ఇతర ప్రచార సామగ్రిని వినియోగించి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. చౌక ధరల దుకాణాల్లో 1,629 ఖాళీలు ఉన్నాయని, ఈ స్థానాలను వెంటనే భర్తీ చేయాలని ఆదేశించారు. వివిధ సమస్యలపై 10 రోజుల్లో సమగ్ర నివేదిక అందజేస్తామని పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి హామీ ఇచ్చారు.

## కేసీఆర్, హరీశ్

# ఒత్తిడితోనే సంతకాలు

(మొదటిపేజీ తరువాయి)

త్వరగా చేయాలన్న ఒత్తిడి వల్ల హడావుడిగా అన్ని అప్రూవల్ చేశామని స్పష్టం చేశారు. మేడిగడ్డ ప్రతి డిజైన్‌లో సీడీవోతో పాటు ఎల్‌అండ్‌టీ సంస్థ పాల్గొం దని వివరించారు. ప్రాజెక్టు నిర్మాణ సంబంధిత చర్చల్లో తాను పాల్గొనలేదని, తనను ఎవరూ పిలవలే దని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టు డీపీఆర్‌కు, క్షేత్రస్థాయిలో జరిగిన నిర్మాణాలకు తేడాలు ఎందుకు ఉన్నాయని కమిషన్ ప్రశ్నించగా ప్రాజెక్టు నిర్మాణం జరిగేటప్పుడే ప్రభుత్వం ఒత్తిడి, అధికారుల నిర్లక్ష్యం వల్ల తప్పిదాలు జరిగాయని వివరించారు. పైనుంచి ఒత్తిడి వల్ల క్వాలిటీ కంట్రోల్ చెక్ సరిగ్గా చేయలేదని, బ్యారేజీల నిర్వహణ, గేట్ల ఆపరేషన్ సైతం కాంట్రాక్టు సంస్థతో పాటు అధికారులు విస్మరించారని వెల్లడించారు. వర్షాకాలానికి ముందు పాటించాల్సిన నిబంధన లలను కూడా గ్రౌండ్ లెవెల్‌లో అధికారులు, కాంట్రా క్టు సంస్థలు సరైన రీతిలో పాటించలేదన్నారు. నరేందర్‌రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు కొన్ని అంశాల్లో దాటవేత ప్రయత్నాలు చేసినట్టు సమాచారం.



# గద్దర్ అవార్డ్స్ కమిటీ ఏర్పాటు

## చైర్మన్‌గా దర్శకుడు నర్సింగరావు

**హైదరాబాద్, ఆగస్ట్ 22 :** కళాకారులకు ప్రభుత్వం తరపున లభించే పురస్కారమైన నంది అవార్డ్స్ స్థానంలో గద్దర్ అవార్డ్స్ ఇవ్వడానికి నిర్ణయించిన ప్రభుత్వం కమిటీని నియమించింది. కొంతకాలంగా తెలుగు రా ష్ట్రాల ప్రభుత్వాలు పక్కన పెట్టేయగా.. ఇటీవల తెలం గాణ సీఎం రేవంత్ రెడ్డి.. అదే పురస్కారాన్ని పేరు మార్చి 'గద్దర్ అవార్డ్స్'పేరిట ఇకపై కళాకారులకు ఇవ్వబోతున్నట్లుగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ ప్రకటన వచ్చిన తర్వాత టాలీవుడ్ నుంచి సరైన స్పందన రాలేదు. మెగాస్టార్ చిరంజీవితో పాటు ఒకరి ద్దరు తప్ప ఎవరూ స్పందించలేదు. దీనిపై సీఎం రేవం త్ రెడ్డి అసహనం వ్యక్తంగా చేయగా.. వెంటనే మెగా స్టార్ చిరంజీవి 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. టాలీవుడ్ తరపున ఫిలిం ఛాంబర్, ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ఈ విషయమై దృష్టి సారించాలని కోరారు. చిరంజీవి కోరిక మేరకు, అలాగే సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్‌ని దృష్టిలో పెట్టుకుని.. తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి, మరియు తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి ఈ విషయంపై స్పందిస్తూ.. అధికారికంగా ఓ ప్రకటనను విడుదల చేసింది. ఆ అవార్డ్స్ విధివిధినాలపై ఎలా ముందుకు వెళ్లాలనేది ఆలోచిస్తున్నామని టాలీవుడ్ తరపున రేవంత్ రెడ్డికి సమాచారం ఇచ్చారు. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఈ అవార్డుల విషయమై.. ఓ కమిటీని నియమించింది. ఈ కమిటీలో ఎవరెవరు ఉన్నారనేది కూడా అధికారికంగా ప్రకటించింది. తెలంగా ణ ప్రభుత్వం నియమించిన ఈ కమిటీ.. గద్దర్ అవార్డు ల లోగో, విధి విధానాలు, నియమ నిబంధనలను రెడీ చేయనుంది. ఈ అవార్డుల కమిటీకీ ఛైర్మన్‌గా బి.నర్సిం గరావు, వైస్ ఛైర్మన్‌గా దిల్ రాజు ఉండగా.. కమిటీ సలహాదారులుగా కె.రాఘవేంద్రరావు, అందెశ్రీ, తమ్మా రెడ్డి భరద్వాజ, అల్లు అరవింద్, గుమ్మడి వెన్నెల, తనికెళ్ల భరణి, డి.సురేష్ బాబు, చంద్రబోస్, నారాయణమూర్తి, వందేమాతరం శ్రీనివాస్, అల్లాణి శ్రీధర్, సానా యాదిరెడ్డి, హరీశ్ శంకర్, బలగం వేణు వంటివారిని సెలక్ట్ చేశారు. వీరంతా కలిసి తెలంగాణ ప్రభుత్వం ఇవ్వనున్న గద్దర్ అవార్డ్స్‌పై కూలంకషంగా చర్చించి.. తుది నిర్ణయాన్ని ప్రభుత్వానికి తెలియజేయనున్నారు. అన్నీ సక్రమంగా జరిగితే.. త్వరలోనే 'గద్దర్ అవార్డ్స్'కు సంబంధించి అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.



# తప్పు ఎవరు చేసినా వదిలేది లేదు

- అచ్యుతాపురం ఫార్మా పరిశ్రమలో జరిగిన ఘటనపై ఉన్నత స్థాయి విచారణ కమిటీ
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు
- మృతుల కుటుంబాలకు రూ.కోటి ఆర్థిక సాయం ప్రకటన

**అమరావతి, ప్రజానావ:** అచ్యుతాపురం ఫార్మా పరిశ్రమలో జరిగిన ఘటనపై ఉన్నత స్థాయి విచారణ కమిటీ వేస్తున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఇండస్ట్రీలలో భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన వెల్లడించారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో నిబంధనల మేరకు ఎస్ఓపీ అనుసరించలేదని తెలుస్తోందన్నారు. పరిశ్రమలో ఏం జరిగింది అనే విషయంతో పాటు లోపాలపై కమిటీ విచారిస్తుందని తెలిపారు. కమిటీ నివేదిక వచ్చాక తప్పు ఎవరు చేసినప్పటికీ వదిలిపెట్టమని ఆయన వివరించారు. గత ఐదేళ్లలో విశాఖలో 119 ఘటనల్లో 120 మంది మృతి చెందారన్న చంద్రబాబు పరిశ్రమల్లో పూర్తిస్థాయి భద్రతా ప్రమాణాలు చేపట్టలేదని అసహనం వ్యక్తం చేశారు. ఫార్మా కంపెనీలో శక్తివంతమైన పేలుడు జరిగిందన్నారు. అచ్యుతాపురం సెజ్‌లో ఫార్మా పరిశ్రమను పరిశీలించిన అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. పరిశ్రమలో కలియతిరిగి ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడిన ఆయన విశాఖ ఆసుపత్రుల్లో ఫార్మా కంపెనీ బాధితులను పరామర్శించినట్లు వెల్లడించారు. మృతులు, బాధితుల కుటుంబ సభ్యులను ఓదార్చానన్నారు. మృతుల కుటుంబాలకు రూ.కోటి ఆర్థిక సాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ.50లక్షలను సాయం అందిస్తున్నట్లు ప్రకటించారు. 'ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతాం. పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ కోసం కమిటీ ఏర్పాటు చేస్తాం. బాధిత కుటుంబాలకు కంపెనీ పరిహారం చెల్లిస్తోంది. బాధిత కుటుంబాలను ఆదుకునే బాధ్యత తీసుకుంటాం. ఘటనపై ఉన్నతస్థాయి విచారణ కమిటీ వేస్తున్నా. పరిశ్రమలో ఏం జరిగింది అనే విషయంతో పాటు లోపాలపై కమిటీ విచారిస్తుంది. వాటికి ఉన్న ఇబ్బందులపైనా పరిశీలిస్తుంది. పరిశ్రమలు బాధ్యత తీసుకోకుండా ఇష్టానుసారం చేస్తామంటే కుదరద'ని చంద్రబాబు పునరుద్ఘాటించారు. రెడ్ క్యాటగిరీలో ఉన్న పరిశ్రమలు జాగ్రత్తలు తీసుకోవాలన్న చంద్రబాబు పరిశ్రమలు ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.




# దేశవ్యాప్తంగా భారీగా నకిలీ యూనివర్సిటీలు

- మొత్తం 21 నకిలీ వర్సిటీలు ఉన్నట్లు గుర్తింపు
- ఏపీలో రెండు నకిలీ యూనివర్సిటీలు గుర్తించిన యూజీసీ

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా భారీగా నకిలీ యూనివర్సిటీలు ఉన్నట్లు యూజీసీ గుర్తించింది. మొత్తం 21 నకిలీ వర్సిటీలు ఉన్నట్లు యూజీసీ తన ప్రకటనలో వెల్లడించింది. వాటిలో ఏపీకి సంబంధించి రెండు యూనివర్సిటీలు ఉన్నట్లు గుర్తించింది. గుంటూరులోని కాకుమాని వారితోటలోని క్రైస్ట్ న్యూ టెస్టమెంట్ డీమ్డ్ యూనివర్సిటీ, విశాఖపట్నంలోని బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ ఆఫ్ ఇండియా.. ఈ రెండు యూనివర్సిటీలను నకిలీవిగా యూజీసీ ప్రకటించింది. ఇలాంటి నకిలీ వర్సిటీలకు డిగ్రీలు ప్రదానం చేసే అధికారం లేదని, ఈ విద్యా సంస్థలు ఇచ్చిన ధ్రువపత్రాలు చెల్లుబాటు కావని యూజీసీ పేర్కొంది. మరోవైపు యేటా యూజీసీ నకిలీ యూనివర్సిటీలను ప్రకటిస్తున్నా, ఉన్నత విద్యాశాఖ ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదని పలువురు విమర్శలు చేస్తున్నారు. కనీసం వాటి యజమానులను పిలిచి మాట్లాడిన దాఖలాలు కూడా లేవని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం నగరాల్లో తమిళనాడు, పంజాబ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన కొన్ని యూవర్సిటీల పేర్లతో యధేచ్ఛగా కోర్సులు నిర్వహిస్తున్నారు. వన్ సిట్టింగ్‌లోనే డిగ్రీ సర్టిఫికెట్లు ఇస్తామంటూ అమాయక ప్రజాలను బురిడీ కొట్టిస్తున్నారు. అయితే అవి నకిలీ యూనివర్సిటీలని తెలియని చాలామంది విద్యార్థులు వాటిల్లో ప్రవేశాలు పొందుతున్నారు. తీరా డబ్బు, సమయం వెచ్చించి చదివిన తర్వాత ఆ ధ్రువపత్రాలు చెల్లవని చెబుతుండటంతో తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నత విద్యా శాఖ, ఉన్నత విద్యా మండలి నకిలీ విశ్వ విద్యాలయాలపై దృష్టి పెట్టాలని, వాటిని ప్రక్షాలన చేయాలని విద్యావేత్తలు కోరుతున్నారు.

# ఎస్సీ వర్గీకరణను అమలు చేయండి

### సిఎం రేవంత్‌ను కోరిన మందకృష్ణ

**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగానలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కోరారు. సుప్రీం తీర్పు వచ్చిన దరిమిలా సిఎం గతంలోనే హామీ ఇచ్చినందున తోణం ఇందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాల న్నారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ నివాసం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కలిసారు. మందకృష్ణతో పాటు ముఖ్యమంత్రిని మంత్రి దామోదర రాజనరసిం హ, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, కవ్వంపల్లి సత్యనారాయణ, కాలె యాదయ్య, లక్ష్మీకాంతారావు, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు,మాజీ ఎంపీ పసునూరి దయాకర్ ఉన్నారు.. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

# సంజయ్ రాయ్‌కి వికృతమైన సెక్స్ అలవాట్లు..!!

### సైకో అనాలిసీస్‌లో బైటపడ్డ విస్తుపోయే విషయాలు

**న్యూఢిల్లీ:** కోల్‌కతా జూనియర్ డాక్టర్ హత్యాచార ఘటన దేశంలో సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఇప్పటికి కూడా ఈ ఘటనపై దేశంలో నిరసనలు కొనసా గుతున్నాయి. ఈ నేపథ్యంలో.. కోల్ కతా హైకోర్టు ఆదేశాల మే-రకు నిందితుడు సంజయ్ రాయ్ కు సీబీఐ సైకోఅనాలిసిస్ నిర్వహించి నట్లు తెలుస్తోంది. దీనికోసం కోల్ కతా నుంచి ప్రత్యేక సిబ్బంది వచ్చారు. అయితే.. నిందితు డు సంజయ్ రాయ్ అత్యంత వికృతమైన లైంగిక అలవాట్లు కల్గి ఉన్న విషయం బైటప డింది. అంతేకాకుండా.. అతను జంతువుల కన్నా.. హీనంగా ప్రవర్తించేవాడని, పోర్న్ వీడియోలు చూడటానికి అలవాటు పడి, దారుణంగా ప్రవర్తించే వాడనే విషయం కూడా బైటపడింది. అతను అధికారులు టెస్టులు చేస్తున్నప్పుడు ఏ మాత్రం.. తప్పు చేసినట్లు బాధపడకుండా.. మాట్లాడినట్లు తెలుస్తోంది. అతనిలో ఎలాంటి పశ్చాత్తాప భావన కూడా లేదని తెలుస్తోంది. దీంతో అతని మాటలు విన్న అధికారులు సైతం.. విస్తుపోయారంట. ఈ నేపథ్యంలో అతని వద్ద నుంచి స్టేట్ మెంట్ ను రికార్డును చేసిన పోలీసులు సీల్డ్ కవర్ లో సుప్రీంకోర్టు ధర్మాసం ముందు ఉంచినట్లు తెలుస్తోంది. మరోవైపు ఘటన జరిగిన ముందు రోజు రాత్రి.. నిందితుడు వేశ్యలు ఉండే చోటకు వెళ్లినట్లు కూడ తెలుస్తోంది. ఈ ఘటనపై మరోసారి సుప్రీంకోర్టులో వాదనలు నడవనున్నాయి. చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ తోపాటు, జస్టిస్ జేడీ పార్థీవాలా, మనోజ్ మిశ్రా తో కూడిన బెంచ్ ఆగస్టు 20న ఈ కేసును సుమోటోగా స్వీకరిం చింది. ఆ తర్వాత సుప్రీంకోర్టు ఘటనపై తీవ్రంగా పరిగణించింది. వెస్ట్ బెంగాల్ ప్రభు త్వం, పోలీసులు, ఆర్‌జీకర్ ఆస్పత్రిపై కూడా కోర్టు తీవ్రంగా పరిగణించినట్లు తెలుస్తోంది. పోలీసులు కేసునమోదుకు ఆలస్యం చేయడం, క్రైమ్ జరిగిన ప్రదేశాన్ని పోలీసులు ఎందుకు సీల్ చేయలేదని ఫైర్ అయ్యింది. ఆర్ జీ కర్ ఆస్పతిలో.. దుండగులు ప్రవేశించి అల్లర్లు జరిగితే.. సర్కారు వైఫల్యం కూడా ఉందని సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.అదే విధంగా.. ఈ ఘటనను ఆత్మహత్య అనడం, ఆ తర్వాత యు-వతి పేరు ప్రస్తావించడం, ఫోటోలు పత్రికల్లో ప్రచురించడం పట్ల కూడా ధర్మాసనం సీరియస్ గా వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం సుప్రీంకోర్టు ఈ కేసు విచారణ నేపథ్యంలో.. ఎలాంటి వ్యాఖ్యలు చేస్తుందో, తదుపరి నిర్ణయం ఏంతీసుకుంటుందో అని సర్వాత్ర ఆసక్తి నెలకొంది.

# ఒడిశాలో ఆయిల్ ట్యాంకర్ బీభత్సం

### నలుగురు మృతి, మరో 20 మందికి గాయాలు

**గంజాం :** ఒడిశాలోని గంజాం జిల్లాలో జరిగిన ఘోర ప్రమాదంలో నలుగురు మరణించారు. ప్రయాణికలతో వెళ్తున్న బస్సును ఆయిల్ ట్యాంకర్ ఢీ కొట్టి.. ఆ పక్కనే ఉన్న టీ స్టాల్ లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందగా.. మరో 20 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భంజన్ జాగర్ నుంచి బెర్హంపూర్‌కు 50 మంది ప్రయాణికులతో బస్సు వెళ్తోంది. మార్గం మధ్యలో సంబర్ జోల్ లోని కంజూరు చౌరస్తా సమీపంలో ఎదురుగా వస్తున్న ఆయిల్ ట్యాంకర్ బస్సును ఢీ కొట్టింది. ముందు ఉన్న ట్రక్కును ఓవర్ టేక్ చేయాలని ప్రయత్నించిన ట్యాంకర్ డ్రైవర్.. వాహనంపై పట్టు కోల్పోవడంతో.. అది టీ స్టాల్ లోకి దూసుకెళ్లింది.ఆ సమయంలో అక్కడ టీ తాగుతున్న ఇద్దరు వ్యక్తులు ట్యాంకర్ చక్రాల కిందపడి మరణించారు. మరో ఇద్దరు కూడా ప్రమాదంలో మృతి చెందారు. ప్రమాదం జరిగిన వెంటనే.. స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కొందరు తీవ్రంగా గాయపడగా.. వారిని మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు వారికి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# రుణమాఫీపై నిజస్వారూపం బయటపడింది

- రేవంత్ మోసం.. కాంగ్రెస్ పాపంలా మాఫీ
- ఇంకా 22లక్షల మందికి రుణమాఫీ కాలేదు
- జనగామ ధర్నాలో హరీష్ రావు విమర్శలు

**జనగామ, ప్రజానావ:** రైతుల రుణమాఫీ విషయంతో సీఎం రేవంత్ రెడ్డి నిజస్వరూపం బయట పడిందని, మోసం రేవంత్ రెడ్డిది, పాపం కాంగ్రెస్ పార్టీదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. గురువారం జనగామ జిల్లా కేంద్రంలో రుణమాఫీపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాల ఆయన పాల్గొని మాట్లాడారు. రేవంత్ రెడ్డి జనగామకు వచ్చి కొమురవెల్లి మల్లన్న మీద ఓట్టు వేసి ఆగస్టు 15 వరకు రైతులకు రుణమాఫీ చేస్తా అన్నడు. ఏ ఊర్లో నైనా వంద శాతం రుణమాఫీ అయిందా? అని ప్రశ్నించారు. ఇంకా 22 లక్షల మందికి రుణమాఫీ కాలేదు. ఇదే విషయాన్ని కాంగ్రెస్ మంత్రులే ఒప్పుకున్నారని గుర్తు చేశారు. రుణమాఫీ మొత్తం కాలేదని, తెలంగాణ ప్రజలను కాపాడాలని యాదగిరిగుట్ట నర్సింహ స్వామిని వేడుకున్నాని చెప్పారు. ఆగస్టు నెల వచ్చినా ఊర్లల్లో చెరువులు నింపడం లేదు. రైతుబీమా, రైతుబంధు ఇచ్చి చెరువులు నింపిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. జాబ్ క్యాలెండర్ ఏమైంది? రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడ అని నిలదీశారు. అసెంబ్లీలో చర్చకు రేవంత్ రెడ్డి భయపడ్డాడని ఎద్దేవా చేశారు. అలాగే పోలీసులను హెచ్చరిస్తున్న మా కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నరు. కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వతం కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. చీఫ్ సెక్రటరీ మెడలు వంచైనా సరే రుణమాఫీ చేయిస్తాం. ఆయన వెంట ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు. రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్, బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నేతలు దాడి చేయడాన్ని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. కారు అద్దాలు ధ్వంసం చేసి రాళ్లు, కోడిగుడ్లతో దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. సో కాల్డ్ ప్రజాపాలనలో నాయకులు, జర్నలిస్టులపై దాడులు చేస్తారా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా అని నిలదీశారు. బీఆర్ఎస్ పాలనలో ఏనాడు ఇలాంటి దాడులు జరగలేదని అన్నారు. ప్రజా సమస్యల పట్ల ప్రశ్నించే గళాలను రేవంత్ సర్కారు అణిచివేసే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు. తిరుమలగిరి పట్టణంలో దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీని హరీశ్‌రావు కోరారు. కాంగ్రెస్ పిట్ట బెదిరింపులకు బీఆర్ఎస్ పార్టీ భయపడదని అన్నారు. నాయకులు, కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చేదాక, రైతులందరికీ రుణమాఫీ పూర్తి చేసే దాకా పోరాటం కొనసాగిమని తెలిపారు. ఎక్కడిక్కడ నిలదీస్తామని చెప్పారు.

# రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వ దొంగ మాటలు

### ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**జనగాం, ప్రజానావ:** రైతుల రుణమాఫీ విషయమై బీఆర్ఎస్ ధర్నాలు చేస్తోంది. రైతులకు షరతులు లేకుండా పంట రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేర్యాల మండల కేంద్రంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చేర్యాల, మద్దూర్, కొమురవెల్లి, దూ ల్మిట్ట మండలాల బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లా రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వ దొంగ మాటలను గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులే నమ్మని పరిస్థితి ఉందన్నారు. ఎన్నికల ముందు 2లక్షల రుణమాఫీ చేస్తామని రాహుల్ గాం ధీ, ప్రియాంక గాంధీతో పలు సభల్లో హామీ ఇవ్వ డం జరిగిందని తెలిపారు. కేసీఆర్ 1లక్ష రూపాయలే రు-ణమాఫీ చేస్తే.. 18వేల కోట్ల రూపాయలు ఖర్చు అయ్యాయని... కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రు-ణమాఫీ చేస్తే 18వేల కోట్లు ఖర్చు కూడా కాలేదని పల్లా రాజేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఎన్నిక ల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు కొండంత అని.. అమలు చేస్తున్నవి రవ్వంత అని ఎద్దేవా చేశారు.. పూటకో మాట చెబుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు గాలికి వదిలేశారని విమర్శించారు. నేటికీ హరీష్ రాజీ నామాపై ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నారని... దేవుళ్ళ సాక్షిగా ప్రమాణాలు చేసి దేవుళ్లను సైతం మోసం చేసిన చరిత్ర రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. మొదట రుణమాఫీకి 48వేల కోట్లు ఖర్చు అవుతాయని చెప్పి.. మరోసారి 31వేల కోట్లు చేస్తున్నాం అని చెప్పి.. 17వేల కోట్ల రుణమాఫీ చేసినం అని గొప్పలు చెప్పుకుంటున్నా రని పల్లా రాజేశ్వర రెడ్డి పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు పక్కనబెట్టి తిట్ల పురాణం అందుకున్నా రని విమర్శించారు. భట్టి విక్రమార్క బ్యాంకర్లతో జరిపిన మీటింగులో 17వేల కోట్లు బ్యాంకులకు పంపిస్తే కేవలం 7500 కోట్లు రుణమాఫీ చేసినం అని చెబుతున్నా రన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు రుణమాఫీ చేసేందుకు అడ్డురాని ఆంక్షలు రైతులకు రుణమాఫీ చేసేందుకు అడ్డు వస్తున్నాయా అని నిలదీశారు. ఏ గ్రామంలోనూ 30శాతంకి పైగా రుణమాఫీ కాలేదన్నారు.

# అమెరికాలో తెలుగు యువకులపై వ్యభిచార అభియోగం

### ఐదుగురు తెలుగు యువకులు అరెస్ట్

**న్యూఢిల్లీ:** దేశం కానీ దేశంలో ఉన్నత చదువు లు, ఉద్యోగాల కోసం వెళ్లి న తెలుగుయువకులు వ్యభి చారం కేసుల్లో చిక్కుకోవడం కలకలం సృష్టించింది. స్థానిక చట్టాలపై అవగాహనా రాహిత్యంతో చేసిన పనులకు కటకటాల పాలయ్యారు. రెండు రోజుల క్రితం ఆగస్ట్ 22 తెల్లవారుజామున టెక్సాస్ పోలీసులు జరిపిన స్టింగ్ ఆపరేషన్‌లో 18మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో పలువురు వ్యభిచారం చేస్తూ పట్టుబడినట్టు అభియోగాలు మోపారు. టెక్సాస్ పోలీ సులు పట్టుకున్న వారిలో ఐదుగురు తెలుగు యువకులు సహా, ఏడుగురు భారతీయులు ఉన్నారు. మిగిలిన వారిలో ఇతర దేశాలకు చెందిన వారు ఉన్నారు. టెక్సాస్‌లోని డెంటన్‌కు చెందిన ఐదుగురు తెలుగు యువకులతో సహా ఏడుగురు భారతీయులను వ్యభిచార కార్యకలాపాలపై నిర్వహించిన స్టింగ్ ఆపరేషన్‌లో పోలీసులు అరెస్ట్ చేశారు. డెంటన్ కౌంటీ షెరీఫ్ కార్యాలయం నిర్వహించిన వ్యభిచార కార్యకలాపాల నిరోధక స్టింగ్ ఆపరేషన్‌లో ఐదుగురు తెలుగు మూలాలు ఉన్న వ్యక్తులతో సహా ఏడుగురు భారతీయులు అరెస్ట్ అయ్యారు. అభియోగాలు ఎదుర్కొంటున్న వారిలో ఒకరు 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సున్న వారిని లైంగిక చర్యల కోసం అభ్యర్థించినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అమెరికాలో వ్యభిచారం ఆరోపణలతో అరెస్టైన వారిలో టెక్సాస్‌లోని డెంటాన్‌కు చెందిన బండి నిఖిల్, గల్లా మోనిష్, లిటిల్ ఎమ్‌కు చెందిన అమిత్ కుమార్, డెంటాన్‌కు చెందిన కుమ్మరి నిఖిల్, జైకిరణ్ రెడ్డి, రాయపాటి కార్తీక్, శ్రేష్టనబీన్ ఉన్నారు. డెంటన్ కౌంటీలో వ్యభిచారాన్ని అరికట్టడానికి ఉద్దేశించిన స్టింగ్ ఆపరేషన్ లో నార్త్ టెక్సాస్‌కు చెందిన 18 మంది వ్యక్తులను అరెస్టు చేసినట్లు గత మంగళవారం టెక్సాస్ షెరీఫ్ కార్యాలయం వార్తా ప్రకటన విడుదల తెలిపింది. ఈ ఆపరేషన్‌కు హాయ్‌ల్యాండ్ విలేజ్ పోలీస్ డిపార్ట్‌మెంట్ మద్దతు ఇచ్చినట్టు వివరించారు. ఈ ఆపరేషన్ సమీపంలోని నగరాలకు చెందిన ఇతర వ్యక్తులపై ఆరోపణలకు దారితీసింది. వ్యభిచారాన్ని కోరడం టెక్సాస్ రాష్ట్ర చట్టాల ప్రకారం జైలు శిక్షలకు అర్హమైన నేరంగా వర్గీకరించారు. మైనర్‌తో లైంగిక సంబంధం కోసం అభ్యర్థించడం రెండవ డిగ్రీ నేరంగా పరిగణిస్తారు. అరెస్టును తప్పించుకోవడం, చట్టవిరుద్ధంగా ఆయుధాన్ని తీసుకెళ్లడాన్ని క్లాస్ దుష్ప్రవర్తనగా పరిగణిస్తారు. టెక్సాస్‌లో భారతీయ యువకుల అరెస్టులు స్థానిక సమాజంలోని ఆందోళనలను హైలైట్ చేశాయి. ముఖ్యంగా డెంటన్‌లోని అభియోగాలకు గురైై అరెస్టైన వ్యక్తులలో ఎక్కువ మంది విద్యార్థులే ఉన్నారు. వ్యభిచార కార్యకలాపాలలో నిమగ్నమైన ఇతరులను గుర్తించేందుకు మానవ అక్రమ రవాణా విభాగం ద్వారా స్టింగ్ ఆపరేషన్ నిర్వహించినట్టు షెరీఫ్ కార్యాలయం వివరించింది. భారతీయ యువకులు ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లి వ్యభిచార కార్యకలాపాల్లో అరెస్టు కావడం సంచలనం సృష్టించింది.

# హసీనాను మాకు అప్పగించండి..

### భారత్‌ను కోరిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ

**న్యూఢిల్లీ:** షేక్ హసీనా ప్రస్తుతం భారత దేశంలో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. అయితే హసీనాను తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ భారత్‌ను కోరింది. హసీనాపై బంగ్లాలో హత్యా అభియోగాలు సహా పలు కేసులు నమోదయ్యాయని తెలిపింది. ఈ క్రమంలోనే ఆమెను తమ దేశానికి అప్పగించాలని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ భారత్ ను డిమాండ్ చేసింది. షేక్ హసీనాకు పొరుగు దేశం ఆశ్రయం కల్పించడం విచారకరం. ఆమె బంగ్లా విజయాన్ని అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతున్నారు. హసీనాను న్యాయబద్ధంగా బంగ్లాదేశ్‌కు అప్పగించండి. పలు కేసుల్లో ఆమెను విచారించేందుకు మా దేశ ప్రజలు, ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఆమెను విచారణ ఎదుర్కోనివ్వండి అని బీఎన్‌పీ పార్టీ సెక్రటరీ జనరల్ మీర్జా ఫఖ్రుల్ ఇస్లాం పేర్కొన్నారు. విద్యార్థులు చేపట్టిన రిజర్వేషన్ల ఆందోళనలో బంగ్లాదేశ్ అట్టుడికిపోయింది. ఈ అల్లర్లలో వందల మంది ప్రాణాలు కోల్పోగా అనేక మంది గాయాలపాలయ్యారు. ఈ నేపథ్యంలోనే మృతుల కుటుంబాలు పోలీసులను ఆశ్రయించారు. వారి కుటుంబ సభ్యుల మరణాలకు హసీనా కారణమని ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. దీంతో ఆమెపై, ఆమె అనుచరులపై పోలీసులు పలు కేసులు నమోదు చేశారు. హసీనాపై ఇప్పటి వరకు 31 కేసు నమోదయ్యాయి. ఇందులో 26 హత్య అభియోగాలు కూడా ఉన్నాయి. మారణహోమానికి కారకులయ్యారనే ఆరోపణలపై నాలుగు కేసులు నమోదయ్యాయి. కిడ్నాప్‌కు సంబంధించిన మరో కేసు కూడా ఆమెకు నమోదైంది. బంగ్లాదేశ్ అల్లర్ల కారణంగా ప్రధాని పదవి నుంచి దిగిపోయిన హసీనా కుటుంబ సభ్యులు, ఆమె కుమారుడు సాజీత్ వాజెద్, కుమార్తె సైమా వాజెద్ సోదరి షేక్ రెహానాను హత్య కేసుల్లో నిందితులుగా చేర్చారు.

# ఇదేనా ఇందిరమ్మ పాలన..?

- మహిళా జర్నలిస్టులకే రక్షణ లేదా?
- సీఎం రేవంత్ రెడ్డి సొంత గ్రామంలో మహిళా జర్నలిస్టుల దాడి
- జర్నలిస్టులపై దాడిని ఖండించిన కేటీఆర్

**హైదరాబాద్, ప్రజానావ:** విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఇదేనా ఇందిరమ్మ పాలన?, మహిళా జర్నలిస్టులకే రక్షణ లేదా అని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. రైతు రుణమాఫీ అసలు వాస్తవాలను ప్రజలకు చూపించేందుకు సీఎం సొంత ఊరు కొండారెడ్డిపల్లికి వెళ్లిన మహిళా జర్నలిస్టులు సరిత, విజయారెడ్డిపై రేవంత్ రెడ్డి అనుచరులు దాడి చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన కాంగ్రెస్ గుండాలపై కేసులు నమోదు చేయాలని డీజీపీని కోరారు కేటీఆర్. మహిళా జర్నలిస్టులపై జరిగిన దాడిపై వెంటనే మహిళా కమిషన్ కూడా స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# ఎమ్మెల్సీ కవితకు మరోసారి అస్వస్థత

### ఎయిమ్స్‌కు తరలింపు

**న్యూఢిల్లీ:** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గురువారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. జైలు వైద్యుల సూచనల మేరకు అధికారులు ఆమెను దేశ రాజధానిలోని ఎయిమ్స్‌కు తరలించారు. ఆసుపత్రిలో ఆమెకు పరీక్షలు నిర్వహించారు. కవిత వైరల్ ఫీవర్, గైనిక్ సమస్యలతో బాధపడుతున్నట్లు వైద్యులు వెల్లడించారు. అంతకుముందు జులై 16న కవిత జైల్లోనే అస్వస్థతకు గురికాగా, పశ్చిమ ఢిల్లీలోని హరినగర్‌లోని దీనదయాళ్ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం ఆమెను తిరిగి జైలుకు తీసుకువెళ్లారు. ఇప్పుడు ఆమెకు ఎయిమ్స్‌లో చికిత్స అందిస్తున్నారు. కవిత ఐదు నెలలకు పైగా తీహార్ జైల్లో ఉంటున్నారు. మరోవైపు కవిత ఆరోగ్యం దెబ్బతినడంతో శుక్రవారం బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు ఢిల్లీ బయల్దేరి వెళ్తున్నట్లు సమాచారం. లిక్కర్ స్కామ్ కేసులో ఇటీవల ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది. ఈలోగా ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని ఈడీకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అదే సమయంలో 23వ తేదీలోగా రిజాయిండర్ దాఖలు చేయాలని కవిత తరఫు న్యాయవాదులను ఆదేశించిన విషయం తెలిసిందే.



# పశ్చిమాసియాలో సంక్షోభాలు ఆందోళనకరం

### యుద్ధక్షేత్రంలో సమస్యకు పరిష్కారం లభించదు
### పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీలో ప్రధాని మోడీ

**వార్సా, ఆగస్ట్ 23 :** ఉక్రెయిన్‌తో పాటు పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభాలు తీవ్ర ఆందోళనకరమని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. యుద్ధక్షేత్రంలో సమస్యకు పరిష్కారం లభించదన్న ఆయన.. చర్చలు, సంప్రదింపుల ద్వారా ఈ ప్రాంతాల్లో సాధ్యమై నంత త్వరగా శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు తాము మద్దతు తెలుపుతామన్నారు. పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ అయిన తర్వాత విరీడియాకు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడిరచారు. ఉక్రెయిన్, పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధాలు మనందరికీ తీవ్ర ఆందోళనకరం. యుద్ధక్షేత్రంలో ఏ సమస్యకు పరిష్కారం దొరకదని భారత్ బలంగా విశ్వసిస్తుంది. ఏ సంక్షోభంలోన్కైనా సామాన్యులు ప్రాణాలు కోల్పోవడం యావత్ మానవాళికే అతిపెద్ద సవాల్. చర్చలు, దౌత్యంతోనే శాంతి, స్థిరత్వానికి మేం మద్దతిస్తాం. ఇందుకోసం మిత్రదేశాలతో కలిసి అన్నిరకాల మద్దతు ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉంది‘ అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా పోలండ్ వెళ్లిన ప్రధాని మోదీ ఆ దేశ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక సంబం ధాలను మరింత బలోపేతం చేయడంపై చర్చించామని.. ఇరుదేశాలు తమ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చుకోవాలని నిర్ణయించుకున్నామన్నారు. రష్యా దండయాత్ర సమయంలో భారత విద్యార్థుల తరలింపునకు పోలండ్ ఎంతో సహకరించిందని, అందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. అంతకు ముందు అక్కడి ప్రధానమంత్రి కార్యాలయం 'ఛాన్సలరీ'లో ప్రధాని మోదీకి ఘనస్వాగతం లభించింది. ‘భారత్–పోలండ్ భాగస్వామ్యంలో సరికొత్త మైలురాయి. వార్సాలోని ఫెడరల్ ఛాన్సలరీలో భారత ప్రధానికి పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ ఘనస్వాగతం పలికారు. 45 ఏళ్ల అనంతరం భారత ప్రధాని పోలండ్‌లో చేపట్టిన ఈ పర్యటన ఇరుదేశాల భాగస్వామ్యానికి సరికొత్త ఊపునిస్తుంది‘ అని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. ఈ విషయంపై పోలండ్ ప్రధాని టస్క్ స్పందిస్తూ.. ‘ చివరకు, 45ఏళ్ల అనంత రం.. భారత ప్రధానిని వార్సాలో చూడటం సంతోషంగా ఉంది‘ అని ఎక్స్‌లో పోస్టు చేశారు. భేటీలో భాగంగా పలు అంశాలపై ఇరువు రు చర్చలు జరిపారు. ఆ తర్వాత పోలండ్ అధ్యక్షుడు ఆండ్రెజ్ సెబాస్టియన్ దుడాతోనూ మోదీ భేటీ కానున్నారు. ప్రధాని మోదీ పోలండ్ పర్యటనలో భాగంగా భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్.. ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రి రాడోస్లావ్ సికోర్స్కీతో భేటీ అయ్యారు. ఉక్రెయిన్ సంక్షోభం, ఇండో–పసిఫిక్‌లో ద్వైపాక్షిక సహకారంపై చర్చించినట్లు ఎస్.జైశంకర్ పేర్కొన్నారు.

## రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ సర్కార్..

**కోరుట్ల, ప్రజానావ:** కాంగ్రెస్ సర్కార్ రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ దుయ్యబట్టారు.. గురువారం స్థానికఅంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిరసన కార్యక్రమాలు బిఆర్ ఎస్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ పొందక రైతులు ఆందోళన చెందుతున్నారు అని విచారం వ్యక్తం చేశారు. ఒక వైపు ముఖ్యమంత్రి రెండులక్షల వరకు రుణ మాఫీ అయిందని చెబుతుండగా మంత్రులు ఇంకా రుణ మాఫీ పూర్తి కాలేదని ..ఎవరికి తోచిన విధంగా వారు చెబుతూ రైతులను అయోమయానికి గురి చేయడం సరికాదని అన్నారు.రైతులకు అండగా ఉంటామని , జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దారిశెట్టి రాజేష్, తోట నారాయణ, అన్వర్, చీటి వెంకట్రావు, పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**ఎండపల్లి, ప్రజానావ:** వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామంలోని మహాత్మా జ్యోతి బాపులే గురుకుల పాఠశాలను గురువారం రోజున ఆర్డీవో మధుసూదన్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. ఈ సందర్భంగా కలెక్టర్ గురుకుల పాఠశాలను మొత్తం సందర్శించి విద్యార్థుల స్థితిగతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులతో మాట్లాడారు. ఇందులో భాగంగా గురుకుల పాఠశాలకు కాంపౌండ్ వాల్, టాయిలెట్లకు డోర్ లను, మెస్ డోర్స్, చిన్న చిన్న మరమ్మతులను చేయించాలని అధికారులకు సూచించారు. డైనింగ్ హాల్ షెడ్ నిర్మాణానికి ఎస్టిమేషన్ సమర్పిస్తే నిధులు మంజూరు చేస్తామని తెలిపా రు. ప్రిన్సిపాల్ మరియు టీచర్లతో విద్యార్థుల విద్యా, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. వీరి వెంట జిల్లా బి.సి సంక్షేమశాఖ అధికారి సాయి బాబా, డి.సి.వో సుస్మిత, తహశీల్దార్ శేఖర్, యంపిడివో రవీందర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ పి.హరిత, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వామీ పాపాత్ముడైన ముఖ్యమంత్రిని క్షమించు

### యాదాద్రిలో పూజలు చేసిన ఎమ్మెల్యే హరీష్ రావు

**యాదగిరిగుట్ట, ప్రజానావ:** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వారిని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తదితరులు దర్శించుకున్నా రు. రైతుల కు రుణమాఫీ విముక్తి కావాలని పూజలు చేశారు. బీఆర్ ఎస్ ఎమ్మెల్సీ లు, ఎమ్మెల్యేలు, నాయకులతో ఆయన 'స్వామీ.. ఈ పాపాత్ముడ్కైన ముఖ్యమంత్రి ని క్షమించు.. తెలంగాణ ప్రజలపై దయ ఉంచు అని' వేడుకున్నానన్నారు. అనంత రం అక్కడి నుంచి ఆలేరు బయల్దేరారు. కోతల ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు, దేవుళ్ల వీరీద ఒట్లు వేసి మాట తప్పిన సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీసేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆలేరులో నిర్వహించనున్న ధర్నాలో ఆయన పాల్గొంటారు. హరీశ్‌రావు వెంట ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, మాధవరం కృష్ణారావు, కాలేరు వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యేలు గొంగడి సునీత, బూడిద బిక్షమయ్య తదితరులు ఉన్నారు.





# రాహుల్‌కు పెళ్లి అయినట్లు ఉంది

### బంగ్లాదేశ్ బ్లిట్జ్ పత్రికలో కథనం చదివా
### మెదక్ ఎంపి రఘునందన్ రావు ప్రకటన

**హైదరాబాద్, ప్రజానావ:** లోక్‌సభ పక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి గతంలోనే పెళ్లి అయినట్లుగా సమాచారం ఉందని మెదక్ ఎంపీ, బీజేపీ సీనియర్ నేత రఘునందన్ రావు హాట్ కామెంట్స్ చేశారు. రాహుల్ గాంధీకి పెళ్లి అయిందని బంగ్లాదేశ్ వార్తాపత్రిక బ్లిట్జ్‌లో వార్త వచ్చినట్లు ఆయన తెలిపారు. ఆ పత్రికలో రాహుల్‌తో ఉన్న అమ్మాయి ఎవరని రఘునందన్ ప్రశ్నించారు. రాహుల్ గాంధీ విదేశీ జర్నలిస్టులు రాసిన పత్రికలనే నమ్ముతారు. అందులో వార్తలు రాసే వ్యక్తి ఒక షేర్స్ బ్రోకర్. హిండెన్ బర్గ్ నమ్మిన రాహుల్ బంగ్లాదేశ్ బ్లిడ్జ్ పేపర్‌ను కూడా నమ్మాలి. ఆ పేపర్‌లో రాహుల్ గురించి స్పష్టంగా రాశారు. కాంగ్రెస్ నేతలు హిండెన్ బర్గ్‌ను నమ్మితే నేను బ్లిట్జ్‌ను నమ్ముతా. అందులో ప్రచురితమైన ఫొటోలో రాహుల్‌తో ఉన్న అమ్మాయిలు ఎవరు? రాహుల్ పెళ్లి చేసుకున్నారా? లివింగ్ రిలేషన్‌షిప్‌లో ఉన్నారా అనేది తేలాలి. సీఎం రేవంత్.. రాహుల్ అపాయింట్మెంట్ ఇప్పిస్తే నేను ఢిల్లీకి వెళ్లి రాహుల్‌కి బ్లిట్జ్ పేపర్ చూపిస్తానని అన్నారు. అదానీ తప్పుడు వ్యక్తి అయితే ఆయనతో ఒప్పందాలు ఎందుకు చేసుకున్నారు? సెబీ ఛైర్మన్ అయితే షేర్స్ కొనకూడదా? హిండెన్ బర్గ్ విడుదల చేసిన రిపోర్ట్‌ని పరిశీలించిన సుప్రీం కోర్టు ఎక్కడా అవకతవకలు జరగలేదని తీర్పు ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు అదానీతో ఒప్పందాలు చేసుకుంటారు. కానీ వాళ్ళ పార్టీ నేతలు మాత్రం అదానీ వ్యాపారాన్ని ప్రశ్నిస్తారు. మా తమ్ముడు దందా చేయొద్దా అని సీఎం రేవంత్ అంటున్నారు. ముందు దందా అని దేన్ని అంటారో సీఎం తెలుసుకోవాలి. అక్రమ పనులను దందా అంటారు. బాంబే రెడ్ లైట్ ఏరియాకి వెళ్తే దందా అంటే ఏంటో చెప్తారు. ప్రధాని మోదీపై ఇష్టానుసారంగా మాట్లాడిన బీఆర్ఎస్‌కు ఏ గతి పట్టిందో, కాంగ్రెస్‌కు అదే గతి పడుతుందని రఘునందన్ విమర్శించారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

విలేకరులు కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న ప్రజానావ తెలుగు దినపత్రికలో
పని చేయుటకు జర్నలిస్టులకు ఆహ్వానం.. జర్నలిస్టుగా రాణించాలనే తపన..
వార్తా సేకరణలో నేర్పరితనం ఉన్న వారికి సదావకాశం..

రాజన్న సిరిసిల్ల జిల్లాలో
ఈ కింది మండలాలకు విలేకరులు కావలెను

1. సిరిసిల్ల ఆర్‌సి ఇన్‌చార్జి
2. సిరిసిల్ల టౌన్/రూరల్
3. వేములవాడ ఆర్‌సి ఇన్‌చార్జి
4. వేములవాడ టౌన్
5. వేములవాడ రూరల్
6. తంగళపల్లి
7. ఎల్లారెడ్డిపేట
8. ముస్తాబాద్
9. వీర్నపల్లి
10. గంభీరావుపేట
11. ఇల్లంతకుంట
12. కోనరావుపేట
13. రుద్రంగి
14. బోయినపల్లి

9676667020, 8688523585



# రాజన్న ఆలయంలో ఏసీబీ దాడులు

- అవినీతి, అక్రమాలపై ఫిర్యాదులతో ఆకస్మిక తనిఖీలు
- సరుకుల శాంపిళ్లను సేకరించిన అధికారులు

**వేములవాడ, ప్రజానావ:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మికంగా సోదాలు చేపట్టారు. దేవస్థానంలోని ప్రధాన విభాగాల్లో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదులతో గురువారం ఏసీబీ అధికారులు వివిధ శాఖల అధికారులతో కలిసి రాజన్న ఆలయానికి చేరుకున్నారు. ఏసీబీ కరీంనగర్ రేంజ్ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీలలో గోదాము విభాగంలోని సరుకుల శాంపిళ్లను సేకరించారు. అలాగే ప్రసాదాల తయారీలోనూ వినియోగిస్తున్న సరుకుల శాంపిళ్లను తీసుకున్నారు. అలాగే తూనికలు, కొలతలు, ఆహార భద్రత, ఆడిట్ శాఖలకు చెందిన అధికారులు వివిధ అంశాలపై సమగ్ర విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి మాట్లాడుతూ రాజన్న ఆలయంలోని పలు విభాగాలలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయనే ఫిర్యాదుల మేరకు దాడులు జరిపామని తెలిపారు. తూనికలు కొలతలు, ఫుడ్ సేఫ్టీ, ఆడిట్ అధికారులతో కలిసి విచారణ చేపడుతున్నామని వివరించారు. తనిఖీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ దాడుల్లో సీఐలు కృష్ణకుమార్, తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా వెంకటరామారెడ్డి జయంత్యుత్సవాలు

**సిరిసిల్ల, ప్రజానావ:** సిరిసిల్లలో రాజ బహుదూర్ వెంకటరామరెడ్డి జయంత్యుత్సవాలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు అంజిరెడ్డి మాట్లాడుతూ వ్యక్తిలో పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమని పేర్కొన్నారు. వెంకట రామారెడ్డి నిరుపేద రెడ్డిలతో పాటు అన్నివర్గాల వారికి ఇతోధికంగా సేవ చేశారని గుర్తుచేశారు. విద్యా సంస్థలను నెలకొల్పడంతో పాటు వసతి గృహాలను సైతం ఏర్పాటు చేశారన్నారు. నిజాం కాలంలో కోత్వాల్ (పోలీస్ కమిషనర్)గా ఎనలేని సేవలు అందించారని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం భవిష్యత్ కార్యాచరణ ప్రకటించారు. అంతకుముందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన రెడ్డి విద్యార్థులకు సన్మానంతో పాటు పారితోషకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దూరు రాంరెడ్డి, మాజీ అధ్యక్షుడు, కోర్ కమిటీ సభ్యులు పూర్మాణి రామలింగారెడ్డి, పాతూరి మహేందర్ రెడ్డి, బాణాపురం రంగారెడ్డి, పొన్నాల బాల్ రెడ్డి, జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు వివిధ మండలాల అధ్యక్షులు, గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# సర్వాయిపేట ఇక పర్యాటక కేంద్రం

**బెజ్జంకి, ప్రజానావ:** సర్వాయిపేట కొమ్ముగుట్ట ప్రాంతాన్ని తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో ప ర్యాటక కేంద్రంగా మార్చడానికి,సర్వాయి పాపన్న గౌడ్ గారి జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయన పోరాట పటిమను గుర్తించి పాపన్న తిరిగిన స్థలాన్ని టూరిజం హబ్ గా మార్చడానికి 4కోట్ల రూపాయలు కేటాయించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బెజ్జంకి టౌన్ ప్రెసిడెంట్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండిపెల్లి రాజు గౌడ్, తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, అందుకు సహకరించిన పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణ రావు,రవాణా,మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మనకొండూర్



ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అమ్మ కోసం ఒక మొక్కనాటుదాం



**భద్రాద్రి కొత్తగూడెం, ప్రజానావ:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంప హాడ్ గ్రామపంచాయతీలో ఈవో సమ్మయ్య ఆధ్వర్యంలో నాటిన మొక్కలు ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా అమ్మ కోసం ఓ మొక్క నాటుదాం అనే నినాదంతో బూర్గం పహాడ్ గ్రామపంచాయతీ ఈవో కొమరం సమ్మయ్య ఆధ్వర్యంలో గురువారం మొక్కలు నాటారు స్థానిక ఎంపీడీవో కార్యాల యం ఆవరణలో ఖాళీ ప్రదేశంలో స్థానిక యు వత సహకారంతో మొక్కలు నాటారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ అమ్మ కోసం ఓ మొక్క అనే నినాదం ప్రతి ఒక్కరి హృదయాన్ని తాకుతుందని అమ్మ కోసమైనా ఓ మొక్క నాటుదాం అంటూ ఈరోజు ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని తద్వారా ప్రపంచ పర్యావరణ సంరక్షణలో మనము ఒక భాగస్వామ్యం అవుతా మని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు భాగస్వామ్యం చేసుకొని విరివిగా మొక్కలు నాటా లని పర్యావరణాన్ని సంరక్షించా లని ఆయనకు కోరారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ రవీందర్ బాబు యు డి సి రఘు స్థానిక యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు భజన ప్రసాద్ , దుద్దుకూరు రమేష్, శిర్రా నాని, శనగ కిషోర్, ప్రతాప్, రాజు పాల్గొన్నారు.



# పోలీసులు పకడ్బందీగా విచారణ చేపట్టాలి

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సిరిసిల్ల, ప్రజానావ:** ప్రతి కేసులో పోలీసులు పకడ్బందీగా విచారణ చేపట్టి, కేసుల్లో నేరస్తుల శిక్షల శాతం పెంచాలని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. గురువారం జిల్లా పోలీస్ అధికారులతో ఆయన నేరాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిర్యాదు స్వీకరణ నుంచి కేసు నమోదు, చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి కోర్టుల్లో నిందితులకు శిక్షపడే విధంగా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ చేస్తేనే కేసుల్లో శిక్ష శాతం పెరుగుతుందన్నారు. జిల్లాలో హిస్టరీ, రౌడీ షీటర్స్ పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠినంగా వ్యహరించాలన్నారు. గ్రామాల్లో, పట్టణాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై నిఘా ఏర్పాటు చేసి వారిని సంబంధిత అధికారుల ముందు బైండోవర్ చేయాలన్నారు. నేర నియంత్రణలో విలేజ్ పోలీస్ అధికారి కీలక పాత్ర అని, జిల్లాలో గ్రామస్థాయిలో విలేజ్ పోలీస్ అధికారి వ్యవస్థ బలోపేతం చేసి గ్రామస్థాయిలో ఇన్ఫర్మేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దీంతో శాంతి భద్రతల పర్యవేక్షణ సులభతరం అవుతుందన్నారు. నేర పరిశోధనలో సీసీ కెమెరాల ప్రాముఖ్యత ను ప్రజలకు అవగాహన కల్పిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. గ్రామాలు, మండల కేంద్రాలు, పట్టణ కేంద్రాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, పండుగలు, వివిధ జాతర సమయాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా డీజేల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ నిబంధనలకు విరుద్ధంగా డీజే ఉపయోగించినట్లు అయితే కేసులు నమోదు చేసి సీజ్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో అక్రమ గంజాయి రవాణా, గుడుంబా, అక్రమ ఇసుక రవాణా, పీడీఎస్ రైస్‌లపై ఉక్కుపాదం మోపాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ లో స్పెషల్ డ్రైవ్ లు ఏర్పాటు చేసి మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా, నెంబర్ ప్లేట్ లేకుండా, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపే వారితో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహించి వాహనాలు సీజ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు చంద్రశేఖర్ రెడ్డి, మురళి కృష్ణ, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.




# పీఆర్టీయూతోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం

## ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి

**జగదేవపూర్, ప్రజానావ:** జగదేవపూర్ మండలంలో మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు చిలుకూ రి వెంకట్రాంరెడ్డి, బొద్దు ఆధ్వర్యంలో నిర్వహిం చిన పీఆర్టీయూ సభ్యత్వ సేకరణలో పాల్గొన్న శాసనమండలి సభ్యులు కూర రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ గత 54 సంవత్సరాలుగా ఉపాధ్యాయుల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న ఏకైక సంఘం పీఆర్టీయూ సంఘం మాత్రమేనని ఉపాధ్యాయుల సమస్యలన్నీ పీఆర్టీ యూతోనే పరిష్కారమవుతాయని ఎమ్మెల్సీ రఘో త్తం రెడ్డి అన్నారు. జగదేవపూర్ మండలంలో వివిధ పాఠశాలల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్,కేజీబీవీ, బాలికల పాఠశాల మొదలగు పాఠశాలలో సభ్యత్వ సేకరణలో ఎమ్మెల్సీ పాల్గొన్న సందర్భంగా వివిధ ఉపాధ్యా య సమస్యలు ప్రస్తావిస్తూ త్వరలోనే ఉపాధ్యాయులకు మూడు డి ఏ లు ఇవ్వడానికి ముఖ్య మంత్రి అంగీకరించారని, మెరుగైన పిఆర్సీ కోసం పిఆర్టీయూ సంఘం ప్రాతినిథ్యం చేసింద ని, ప్రాథమిక పాఠశాలల్లో 5600 ప్రధానోపా ధ్యాయుల పోస్టులు కొత్తవి మంజూరు చేసి పదివేల పోస్టులకు మొత్తం పెంచి జీవోలు11, 12 లను సవరింప జేయించి బిఈడి అర్హత కలిగిన వారు కూడా పిఎస్ హెచ్‌ఎంలుగా పదోన్నతులు పొందుటకు ప్రభుత్వాన్ని ఒప్పించి ఇప్పిస్తామని ఎమ్మెల్సీ తెలిపారు. అదేవిధంగా మోడల్ స్కూల్ బదిలీలకు వారం పది రోజుల్లో షెడ్యూల్ విడుదలవుతుందని, ఉద్యోగుల వేతనాలు 010 పద్దు కింద ఇవ్వాల్సిందిగా ప్రభుత్వానికి ప్రాతినిథ్యం చేశామని ప్రభుత్వ విద్యా రంగంలో మోడల్ పాఠశాలలను మెర్జ్ చేయాలని, మోడల్ స్కూల్, గురుకులాలు, ప్రభుత్వ ఉపాధ్యాయులు అందరికీ త్వరలోనే హెల్త్ కార్డులు మంజూరు అవుతాయని ఎమ్మెల్సీ తెలిపారు. కేజీబీవీ పాఠశాలల్లో ఉన్న సమస్యల న్నిటిపై ముఖ్యమంత్రికి ప్రాతినిధ్యం చేశామని, సెలవుల విషయం మరికొన్ని నిబంధనలు సవ రింప చేస్తామని త్వరలోనే కేజీబీవీ ఉపాధ్యా యులు అందరికీ మినిమం టైమ్స్ స్కేల్ వర్తిం చేట్లు కృషి చేస్తున్నామని ఎమ్మెల్సీ తెలిపారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేయడానికి కార్యాచరణ ఏర్పాటు చేశామని పాఠశాలల పటిష్టత కోసం ప్రభుత్వ విద్యా రంగంలో చదువుకునే పిల్లల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులంతా కృషి చేయాలని ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తో పాటు పిఆర్టియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు శశిధర్ శర్మ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పి. రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్, మండల కార్యవర్గ సభ్యులు మోతిరామ్, నగేష్, నరేందర్ రెడ్డి, రవీందర్ నాయక్, భగవాన్ రెడ్డి, నాగార్జున్ సాగర్ పాల్గొన్నారు.

# తిరుమల బ్రహ్మోత్సవాలకు భారీగా ఏర్పాట్లు

## సిఫార్సు లేఖలపై దర్శనాలను అనమతి నిరాకరణ

**తిరుమల, ప్రజానావ:** అక్టోబర్‌లో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో పది రోజుల పాటు అన్ని రకాల ప్రత్యేక దర్శనాలను రద్దు చేస్తున్నట్లు టీటీడీ అధికారులు ప్రకటించారు. అక్టోబర్ 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు శ్రీవారి ఆలయంలో జరిగే ఆర్జిత సేవలతో పాటు బ్రేక్ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు టీటీడీ ప్రకటించింది. శ్రీవారి బ్రహ్మోత్సవాలను అక్టోబర్4వ తేదీ నుంచి అత్యంత వైభవంగా నిర్వహించేం దుకు టీటీడీ అన్ని రకాల ఏర్పాట్లు చేస్తోంది. శ్రీవారి దర్శనం కోసం ప్రతిరోజు వేలాది మంది భక్తులు వెళ్తుంటారు. సర్వదర్శనంతో పాటు రూ. 300, బ్రేక్ దర్శనం అందుబాటులో ఉంటుంది. వీఐపీలు, వీవీఐపీల సీఫార్సు లేఖలపై ప్రత్యేక దర్శన సదుపాయం కల్పిస్తారు. అయితేఇప్పటికే టీటీడీ జెఈవో వెంకయ్య చౌదరి అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలలో అధిక రద్దీ ఉంటుంది. భక్తులు సాధారణ రోజులకంటే రెట్టింపు సంఖ్యలో వస్తారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక దర్శనాలను రద్దు చేయాలని టీటీడీ నిర్ణయం తీసుకుంది. అలాగే వృద్ధులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐలు, చిన్నపిల్లల తల్లిదండ్రులతో సహా అన్ని ప్రత్యేక దర్శనాలను రద్దు చేసినట్లు టీటీడీ అధికారులు ప్రకటించారు. ఈ క్రమంలో శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎలాంటి సిఫార్సు లేఖలను టీటీడీ అధికారులు స్వీకరించరు. పది రోజుల పాటు భక్తులంతా సర్వదర్శనం క్యూలైన్‌లోనే శ్రీవారిని దర్శనం చేసుకోవల్సి ఉంటుంది. ఒకవేళ ఎవరైనా వీవీఐపీలు స్వయంగా వస్తే మాత్రం వారికి ప్రోటోకాల్ ప్రకారం దర్శనం కల్పిస్తారు. అక్టోబర్4న ధ్వజారోహణతో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవా లు ప్రారంభ మవుతాయి. 8వ తేదీన గరుడసేవ, 9న స్వర్ణరథం, 11న రథోత్సవం, 12న చక్రస్నానం నిర్వహి స్తారు. ధ్వజరోహణ సందర్భంగా ధ్వజస్తంభంపై గరుడ పతాకం ఎగురవేసి ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాల కు ఆహ్వానిస్తారు. వేద పండితులు మంత్రాలతో దర్భ చాపను ధ్వజస్తంభం చుట్టూ చుడతారు. దర్భతో పేనిన తాడును ధ్వజస్తంభంపై వరకు చుడతారు. వీటి తయారీ కోసం టీటీడీ అటవీశాఖ 2 వారాల ముందునుంచే కసరత్తు చేస్తుంది.



# నేను ప్రజల మనిషిని.. భద్రత అవసరంలేదు

- వ్యక్తిగత భద్రతను నిరాకరించిన ఎమ్మెల్సీ కోదండరామ్

**ఖైరతాబాద్, ప్రజానావ:** తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కోదండరామ్ తనకు వ్యక్తిగత భద్రతను నిరాకరించారు. ఇటీవల గవర్నర్ కోటాలో ఆయన ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయనకు ప్రభుత్వం సెక్యూరిటీని కేటాయించింది. అయితే తనకు కేటాయించిన సెక్యూరిటీని ఆయన నిరాకరించారు. తాను ప్రజల మనిషినని, వ్యక్తిగత భద్రత అవసరం లేదన్నారు. సెక్యూరిటీ ఉంటే ప్రజలతో సత్సంబంధాలు దెబ్బతినే అవకాశాలు ఉంటాయన్నారు. సెక్యూరిటీ లేకుంటేనే ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా తెలిపే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. భద్రతా సిబ్బంది ఉంటే ప్రజలు తన వద్దకు రాకుండా నిలువరిస్తారన్నారు.

# ప్రమాదవశాత్తూ బావిలో పడి మహిళ మృతి

**సిరిసిల్ల, ప్రజానావ:** ప్రమాదవశాత్తూ మహిళ బావిలో పడి మృతి చెందిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా ముష్టిపల్లిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. 10వార్డుకు చెందిన చీమ సంతోషి పొలం పనులు ముగించుకొని ఇంటికి తిరుగు ప్రయాణంలో కాలు జారి బావిలో పడి మృతి చెందినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. మృతురాలికి మృతురాలికి ఇద్దరు పిల్లలున్నారని, నెల కిందటే భర్త మహేశ్ గల్ఫ్‌కు వెళ్లినట్లు స్థానికులు తెలిపారు.



# గుజ్జె నవీన్ కుమార్‌కు బెస్ట్ ఫొటోగ్రాఫర్ అవార్డు

**సిరిసిల్ల, ప్రజానావ:** సిరిసిల్ల పట్టణానికి చెందిన ప్రముఖ ఫొటోగ్రాఫర్ గుజ్జె నవీన్ కుమార్ బెస్ట్ ఫొటోగ్రాఫర్‌గా అవార్డు అందుకున్నారు. ప్రపంచ పొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లాకు చెందిన జీఆర్ వె-ంమోరియల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో నవీన్ కుమార్ బెస్ట్ ఫొటోగ్రాఫర్‌గా ఎన్నికయ్యారు. గురువారం నిజామాబాద్ పట్టణంలోని తేనె సాయిబాబా మందిరంలో జరిగిన ప్రపంచ ఈ పోటీల్లో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దాదన్న గారి విఠల్ రావు చేతుల మీదుగా నవీన్ కుమార్ అవార్డును అందుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రేవతి ఫోటో స్టూడియో నిర్వహిస్తున్న గుజ్జె నవీన్ కుమార్ ఇప్పటికే పలు జాతీయ,అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్నారు. జిల్లా కేంద్రంలో అతి పెద్దదైన రేవతి కిడ్స్ స్టూడియో ఏర్పాటుచేసి సేవలందిస్తున్నారు. 25 ఏళ్లుగా ఫొటోగ్రఫీ రంగంలో కొనసాగుతూ వెడ్డింగ్, పిక్టోరియల్, కాండీడ్,వైల్డ్ లైఫ్ ఫొటోగ్రఫీలో తన ప్రతిభను చాటుకున్న నవీన్ కుమార్ పలు సంస్థల నుంచి సన్మానాలు, సత్కారాలు అందుకున్నారు.



# అమ్మ పేరు మీద ఒక మొక్క

**వేమనపల్లి, ప్రజానావ:** రాష్ట్రమంతటా మొక్కలు నాటి పచ్చటి వనంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు విరివిగా నాటాలని అధికారులు నిర్ణయిం చారు. ఇందులో భాగంగా 'అమ్మ పేరు మీద ఒక మొక్క' అనే కార్యక్రమం మండలంలోని సుంపుటం గ్రామ పంచాయతీలో అవరణలో గల ఖాళీ స్థలంలో పంచాయతీ కార్యదర్శి వెంకట్ గ్రామ యువకులు నాయకులు కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో దందేర మహేష్,పాఠశాల ఉపాధ్యాయులు అపర్ణ, కుబిడే నాణేష్, దుర్గం మల్లేష్, గోవింద్ సత్తయ్య, కుబిడే రవీందర్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓవర్ నైట్‌లో బ్యూటీ తలరాతే మారిపోయింది



ఇమాన్వీ ఇస్మాయిల్... మొన్నటి వరకు ఈ పేరు పెద్దగా ఎవరికీ పరిచయం లేదు. అయితే ఒక్క ఫొటోతో ఈ బ్యూటీ తలరాతే మారిపోయింది. ఓవర్ నైట్‌లో క్రేజీ హీరోయిన్‌గా మారిపోయింది. ప్రభాస్, హనురాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సినిమాలో ప్రభాస్‌కు జోడిగా.. ఇమాన్వీ ఇస్మాయిల్ నటిస్తోన్న విషయం తెలిసిందే. అప్పటి వరకు కేవలం యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లకు మాత్రమే పరిమితమైన ఈ బ్యూటీపై ఒక్కసారిగా ఇండస్ట్రీ దృష్టి పడింది. సీతారామం చిత్రంతో మృణాల్‌ను తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేసిన హను రాఘవపూడి, ఇప్పుడు మరో బ్యూటీని ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నాడు. ఇటీవల సినిమా పూజా కార్యక్రమంలో ప్రభాస్‌తో దిగిన ఫొటోతో ఇమాన్వీ ఒక్కసారిగా ట్రెండింగ్‌లోకి వచ్చింది. ఒక్కసారిగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ బ్యూటీ ఫాలోవర్ల సంఖ్య ఏకంగా లక్ష మంది ఫాలోవర్లు పెరిగిపోయారు. దీంతో ఇప్పుడు ఎక్కడ చూసినా ఈ బ్యూటీ గురించే చర్చ నడుస్తోంది. ఇంకా సినిమా షూటింగ్ కూడా ప్రారంభమవ్వకముందే ఇమాన్వీకి ఆఫర్లు క్యూ కడుతున్నాయని తెలుస్తోంది. బడ నిర్మాతాలు తమ తదుపరి చిత్రాల్లో హీరోయిన్‌గా ఇమాన్వీని తీసుకోవడానికి అప్పుడే ప్రయత్నాలు ముమ్మరం చేశారని తెలుస్తోంది. అయితే ప్రభాస్‌తో సినిమా పూర్తయ్యేంత వరకు మరో సినిమాకు అంగీకరిచకూడదని దర్శకుడు హను రాఘవపూడి ఒక కండిషన్ పెట్టాడని సమాచారం. అంతేకాకుండా మైత్రీ మూవీ మేకర్స్ వరుసగా మూడు సినిమాలు తమ ప్రొడక్షన్ హౌజ్‌లోనే చేసేలా అగ్రిమెంట్ చేసుకున్నారని కూడా వార్తలు వస్తున్నాయి. ఏది ఏమైనా ఈ బ్యూటీ లైఫ్ మాత్రం ఒక్క రోజులోనే మారిపోయిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఇకా సినిమా షూటింగ్ కూడా మొదలవ్వకముందే.. ఇమాన్వీకి వరుస ఆఫర్లు క్యూ కడుతున్నట్లు వార్తలు వస్తుండడంతో రాత్రికి రాత్రి ఈ బ్యూటీ ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయింది. మరి ప్రభాస్ సినిమా తర్వాత ఇమాన్వీ క్రేజ్ ఎంతలా పెరుగుతుందో చూడాలి. ఇదిలా ఉంటే ప్రభాస్, హను రాఘవపూడి కాంబినేషన్‌లో వస్తున్న సినిమాను స్వాతంత్రానికి ముందు జరిగిన సంఘటనల నేపథ్యంలో తెరకెక్కిస్తోన్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు సంబంధించి విడుదల చేసిన కాన్సెప్ట్ ఫొటో సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది.




# ‘విశ్వంభర’ పోస్టర్ వచ్చేసింది

పద్మ విభూషణ్ పురస్కార గ్రహీత, మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుగుతున్న వేళ.. ఫ్యాన్స్‌లో మరింత జోష్ నింపేందుకు విశ్వంభర ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది యూవీ క్రియేషన్స్ సంస్థ. మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భారీ సోషియో ఫాంటసీ ఫిల్మ్ ‘విశ్వంభర’. ‘బింబిసార’ విజయం తర్వాత వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. విక్రమ్, వంశీధర్ రెడ్డి, ఉప్పలపాటి ప్రమోద్ నిర్మాతలు. త్రిష, ఆషిక రంగనాథ్ ఈ సినిమాలో హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ రోజు చిరంజీవి బర్త్ డే సందర్భంగా, అభిమానులకు కానుకగా ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఈ పోస్టర్ చూస్తుంటే వావ్ అనిపిస్తుంది. పోస్టర్ లో చిరంజీవి త్రిశూలం పట్టుకొని ఓ భారీ కొండపై కొత్త లోకంలోకి వెళ్తున్నట్టు ఉంది. పోస్టర్ చూస్తేనే సినిమా దానికి తగ్గట్టు ఉండబోతుందని తెలుస్తుంది. ఇక మెగాస్టార్ పుట్టిన రోజున ఇలాంటి పవర్ ఫుల్ పోస్టర్ రిలీజ్ చేయడంతో ఈ పోస్టర్ వైరల్ గా మారింది. ఇక ఈ సినిమా సంక్రాంతి కానుకగా 2025 జనవరి 10 న రిలీజ్ కాబోతుంది.

# మంచి ఛాన్స్ వదులుకున్న అల్లు అర్జున్!



అల్లు అర్జున్ ఏదైనా ఈవెంట్ కి పాల్గొంటే చాలు ఆయన ఏం మాట్లాడతాడో అని ఆసక్తి మొదలైంది. ముఖ్యంగా మెగా వర్సెస్ అల్లు అంటూ ఫ్యాన్స్ మధ్య జరుగుతున్న ఈ గొడవల గురించి ఆయన ఏదైనా స్పందిస్తారా అని ఎదురుచూస్తారు. లేటెస్ట్ గా సుకుమార్ వైఫ్ తబిత సమర్పణలో రావు రమేష్ లీడ్ రోల్ లో తెరకెక్కిన మారుతి నగర్ సుబ్రమణ్యం ప్రీ రిలీజ్ ఈవెంట్ కు అల్లు అర్జున్ గెస్ట్ గా వచ్చాడు. తను మైక్ అందుకున్న ప్రతిసారీ తన ఆర్మీ గురించి చెప్పడం కామనే. ఈసారి కూడా స్పీచ్ లో తన ఫ్యాన్స్‌ని బంగారం అంటూ వారిని ఖుషి చేశాడు అల్లు అర్జున్. ఐతే ఈ ఈవెంట్ లో అల్లు అర్జున్ ఒక గొప్ప అవకాశాన్ని వదులుకున్నాడని చెప్పొచ్చు. అదెలా అంటే ఎలాగు ఈవెంట్ సొంత వాళ్లదే అన్నట్టు కాబట్టి ఈవెంట్ లో నేడు జరుపుకునే మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే గురించి ప్రస్తావించి ఒక మెగా విష్ అందిస్తే సరిపోయేది. అల్లు అర్జున్ ఎంత పెద్ద స్టార్ అయినా చిరంజీవికి అభిమానే కాబట్టి మెగా ఫ్యాన్స్ అతన్ని ఎటాక్ చేయడం గురించి ఆలోచించే వారు. అలా కాకుండా ఈవెంట్ లో హీరోలను చూసి హీరో అయిన వాళ్లు ఉన్నారు. కానీ ఫ్యాన్స్ ని చూసి హీరో అయ్యానంటూ అల్లు అర్జున్ చెప్పుకొచ్చాడు. అంతేకాదు తన ఫ్రెండ్స్ కోసం తాను నిలబడతానని.. వారి కోసం ఎక్కడికైనా వెళ్తానని చెప్పాడు. అంటే ఇన్ డైరెక్ట్ గా అల్లు అర్జున్ తన స్నేహితుడు వైసీపీ నేత శిల్పా రవి కోసం వెళ్లడం గురించి మళ్లీ చెప్పుకొచ్చాడని ఆడియన్స్ కు అర్థమైంది. అసలే సోషల్ మీడియాలో ఈ ఇష్యూపై మెగా, పవర్ ఫ్యాన్స్ అంతా గరం గరంగా ఉంటే ఇప్పుడు మళ్లీ స్నేహితుల కోసం నేను నిలబడతా అని అల్లు అర్జున్ చెప్పడంపై ఆయన ఏం చెప్పదలచుకున్నాడో అర్థమైంది. ఐతే నిన్న ఈవెంట్ లో మర్చిపోయాడా లేదా కావాలని స్కిప్ చేశాడా అన్నది పక్కన పెడితే నేడు చిరు బర్త్ డే సందర్భంగా మెగాస్టార్ చిరంజీవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపాడు అల్లు అర్జున్. చిరు అభిమాని అన్నది నైట్ ఈవెంట్ లో గుర్తురాలేదా ఇప్పుడు గుర్తొచ్చిందా అంటూ రకరకాల కామెంట్స్ పెడుతున్నారు. ఐతే వాళ్ల మధ్య ఏం జరుగుతుంది ఏంటి అన్నది పక్కన పెడితే.. అల్లు అర్జున్ ఫ్యాన్స్ విషయంలో చేస్తున్న కామెంట్స్ మాత్రం మెగా ఫ్యాన్స్ హర్ట్ అయ్యేలా చేస్తున్నాయి. మరి ఈ గొడవకు ఫుల్ స్టాప్ ఎప్పుడు ఎవరు పెడతారన్నది చూడాలి.



# చీరలో మిల్కీ బ్యూటీ గ్లామర్ బ్లాస్ట్

స్టార్ హీరోయిన్ తమన్నా సౌత్ మరియు బాలీవుడ్ పరిశ్రమల్లో మంచి క్రేజ్ ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. కథానాయికగా ఎన్నో సక్సెస్‌ఫుల్ సినిమాలు చేసిన ఆమె గత కొంతకాలంగా స్పెషల్ సాంగ్స్ తోనూ ప్రేక్షకులను అలరిస్తోంది. తనకు ఉన్న గ్రేస్‌ఫుల్ డ్యాన్స్ స్కిల్స్ తో ఏ సినిమాలో ఐటెం సాంగ్ చేసినా, సినిమా హిట్ అయ్యే అవకాశం పెరుగుతుందని అనిపిస్తుంటుంది.కెరీర్ మొదట్లోనే, బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా నటించిన ‘అల్లుడు శీను’ చిత్రంలోని “లబ్బర్ బొమ్మ” పాటలో తన డ్యాన్స్ తో ప్రేక్షకులను ఎట్రాక్ట్ చేసింది. తర్వాత “జై లవకుశ”, “గని”, “స్పీడున్నోడు” వంటి చిత్రాలలో చేసిన స్పెషల్ సాంగ్స్ కూడా ప్రేక్షకులను విపరీతంగా ఆకర్షించాయి. అయితే, ఆ మధ్య విడుదలైన సూపర్ స్టార్ రజినీకాంత్ “జైలర్” సినిమాలోని “నువ్వు కావాలయ్యా” పాటలో తమన్నా గ్లామర్ షోతో మరోసారి తన ప్రత్యేకతను చూపించింది. ఈ పాటకు వచ్చిన సక్సెస్ సినిమాకు ముందస్తు హైప్ ను పెంచడంలో కీలక పాత్ర పోషించింది. అంతే కాదు, తమన్నా పెంచిన గ్లామర్ డోస్ వల్ల పాట ట్రెండింగ్ లో నిలిచింది. తాజాగా తమన్నా మరో స్పెషల్ సాంగ్ తో సందడి చేసిన విషయం తెలిసిందే. ఈసారి బాలీవుడ్ లో స్త్రీ 2 మూవీలో “ఆజ్ కా రాత్” అనే స్పెషల్ సాంగ్ లో చిందులేసింది. 2018లో విడుదలైన ‘స్త్రీ’ మూవీలో నోరా ఫతేహి ఐటెం సాంగ్ చేస్తే, ఇప్పుడు సీక్వెల్ లో తమన్నా గ్లామర్ తో అదరగొట్టింది. ఇక సోషల్ మీడియాలో కూడా అమ్మడు తన గ్లామర్ తో ట్రెండ్ అవుతోంది. రీసెంట్ గా ఫొటో షూట్ లో అమ్మడు చీరలో మాయ చేసేసింది. ఒక స్టిల్ లో చీరకొంగు పై అలా నీళ్ళు చల్లుతూ కనిపించింది. గతంలో ఎన్నోసార్లు గ్లామర్ స్టిల్స్ ఇచ్చిన అమ్మడు ఈ రేంజ్ లో మ్యాజిక్ చేయలేదని కొందరు పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. ప్రస్తుతం తమన్నా పలు చిత్రాలలో నటిస్తూ, స్పెషల్ సాంగ్స్ తోనూ దూసుకెళ్తోంది. అయితే, గ్లామర్ సాంగ్స్ కన్నా కొత్త కథాంశాలున్న చిత్రాల్లో నటనకు ప్రాధాన్యత ఇస్తే, ఆమె కెరీర్ మరింత మెరుగ్గా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

## పార్టీ గుర్తు, జెండాను ఆవిష్కరించిన విజయ్

**పార్టీ శ్రేణులతో కలిసి ప్రతిజ్ఞ చేసిన నటుడు**



**చెన్నై, ఆగస్ట్ 23 :** తమిళ అగ్ర నటుడు, దళపతి విజయ్ రాజకీయ అరంగేట్రంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆయన పార్టీ తమిళగ వెట్రి కజగం జెండాను, పార్టీ గుర్తును ఆవిష్కరించారు. చెన్నైలోని టీవీకే పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విజయ్, ఆయన తల్లిదండ్రులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జెండాతో పాటు.. పార్టీ గీతాన్ని కూడా ఆవిష్కరించారు. ఎరుపు, పసుపు రంగుల్లో ఉన్న ఈ జెండాపై రెండు ఏనుగులు అటూ, ఇటూ ఉన్నాయి. పార్టీ జెండా, గీతాన్ని ఆవిష్కరించిన దళపతి విజయ్.. పార్టీ శ్రేణులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. తమ పార్టీ విధానం ఇదీ అంటూ చాటిచెప్పారు. 'మన దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన యోధులను, తమిళ నేల నుంచి వెళ్లి మన హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన సైనికులను ఎప్పటికీ స్మరించుకుంటాం. కులం, మతం, ప్రాంతం లింగం పేరుతో జరుగుతున్న వివక్షను మేం తొలగిస్తాం. అందరికీ సమానహక్కులు, అవకాశాల కోసం కృషి చేస్తాం. సమానత్వం అనే సూత్రాన్ని బలంగా సమర్థిస్తాం. వీటి ప్రజలకు అవగాహన కల్పిస్తాం.' అని విజయ్, పార్టీ శ్రేణులు ప్రతిజ్ఞ చేశారు. ఏడాది ఫిబ్రవరిలో దళపతి విజయ్.. తమిళగ వెట్రి కజగం పార్టీని ప్రారంభిస్తున్నట్లు ప్రకించారు. ఆ సందర్భంగా 2026 అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తానని ప్రకటించారు. ఈ క్రమంలోనే ఎన్నికలకు సమాయత్తం అవుతున్న దళపతి.. నేడు తన పార్టీ జెండాను, గీతాన్ని ఆవిష్కరించారు. అయితే, లోక్‌సభ ఎన్నికల్లో ఎవరికీ మద్ధతు ప్రకటించని విజయ.. అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి పంథాను అనుసరిస్తారనేది ఇంట్రస్టింగ్‌గా మారింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఒంటరిగా పోటీ చేస్తారా? లేక ఏదైనా పార్టీతో పొత్తు పెట్టుకుని ముందుకెళ్తారా? అనేది ఆసక్తి రేపుతోంది.

## ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు

**ప్రయాణికులను దింపేసి చెక్ చేసిన అధికారులు**




**ముంబై, ఆగస్ట్ 23 :** ఇటివల కాలంలో దేశంలో బాంబు బెదిరింపులు ఎక్కువయ్యాయి. అనేక ప్రాంతాల్లో స్కూల్స్, మాల్స్, ఆస్పత్రులు, విమానాల్లో బాంబులు ఉన్నాయని బెదిరింపులు వస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ఎయిరిండియా విమానంలో బాంబు ఉన్నట్లు బెదిరింపులు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు ప్రయాణికులను హడావుడిగా విమానం నుంచి దించేశారు. విమానంలో బాంబు ఉందన్న సమాచారం అందిన వెంటనే అధికారులతో పాటు ప్రయాణికుల్లో భయాందోళన నెలకొంది. గురువారం ముంబై నుంచి తిరువనంతపురం వెళ్తున్న విమానానికి ఈ ముప్పు రావడంతో తిరువనంతపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో పూర్తి అత్యవసర పరిస్థితిని అధికారులు ప్రకటించారు. ఉదయం 8 గంటలకు విమానాన్ని విమానాశ్రయంలో ల్యాండ్ చేసి, ఐసోలేషన్ బేకు తరలించినట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికులను విమానం నుంచి బయటకు పంపించినట్లు చెప్పారు. విమానం తిరువనంతపురం విమానాశ్రయానికి చేరుకోగానే పైలట్ బాంబు బెదిరింపు గురించి తెలియజేసినట్లు ఆయా వర్గాలు తెలిపాయి. ఆ సమయంలో విమానంలో 135 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అయితే బెదిరింపు గురించి ఎవరు సమాచారం ఇచ్చారనే దానిపై ఆరా తీస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. సమాచారం ప్రకారం ఫ్లైట్ 657 ముంబై నుంచి బయలుదేరింది. ఆ తర్వాత అందులో బాంబు ఉన్నట్లు బెదిరింపు వచ్చింది. అయితే బెదిరింపులో నిజం ఎంత అనేది తెలియాల్సి ఉంది. దీని గురించి విచారణ జరుగుతోంది. విమానాన్ని తిరువనంతపురం విమానాశ్రయంలో దించారు. బాంబు బెదిరింపు రావడంతో పూర్తి ఎమర్జెన్సీని ప్రకటించామని తిరువనంతపురం ఎయిర్‌పోర్టు నుంచి తెలిపారు. ఇదిలా వుంటే ఇటీవల గుజరాత్, పంజాబ్, అస్సాంలోని మూడు మాల్స్‌కు బాంబు బెదిరింపులు వచ్చాయి. బెదిరింపు అనంతరం మాల్‌ను ఖాళీ చేయించి విచారణ చేపట్టారు. పంజాబ్‌లోని మాల్‌లో విచారణలో అనుమానాస్పదంగా ఏమీ కనుగొనబడలేదు. దీని తర్వాత అదే రోజు సూరత్‌లోని మాల్‌ను పేల్చివేస్తామని బెదిరింపు వచ్చింది. పోలీసులు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఆ తర్వాత మాల్‌ను పరిశీలించారు. ఆకతాయి యువత చేస్తున్నారా లేదా ఎవరైనా చేస్తున్నారా అనేది తెలియాల్సి ఉంది.




# క్రైమ్ సీన్ మొత్తం మార్చేశారు

(మొదటిపేజీ తరువాయి)

### 18 గంటల తర్వాత క్రైమ్ సీన్‌ను ఎందుకు సీల్ చేశారు?

సీబీఐ నివేదికను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పరిశీలించింది. ఈ సందర్భంగా కోల్‌కతా పోలీసుల తీరుపై ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు నమోదులో లోపాలపై ప్రశ్నల వర్షం కురిపించింది. 'బాధితురాలు తీవ్ర గాయాలతో అర్ధనగ్న స్థితిలో విగతజీవిగా కనిపించింది. అయినా ఆమెది అసహజ మరణం అని రికార్డుల్లో ఆలస్యంగా నమోదు చేయడం తీవ్ర ఆందోళనకరం. అంతేగాక.. అసహజ మరణం అని నమోదు చేయడానికి ముందే పోస్ట్‌మార్టం నిర్వహించడం ఆశ్చర్యంగా ఉంది. శవపరీక్ష జరిగిన 18 గంటల తర్వాత క్రైమ్ సీన్‌ను సీల్ చేశారెందుకు?' అని కోర్టు ప్రశ్నించింది. ఈ కేసులో అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తీరు అనుమానాస్పదంగా ఉందని ధర్మాసనం పేర్కొంది. ఈ కేసును తొలుత రికార్డుల్లో రాసిన పోలీస్ అధికారి తదుపరి విచారణకు కోర్టు ఎదుట హాజరు కావాలని ఆదేశించింది. నిందితుడి వైద్య రిపోర్ట్‌ను కూడా సమర్పించాలని సీబీఐని సూచించింది. కేసు నమోదులో కోల్‌కతా పోలీసులు ప్రదర్శించిన నిర్లక్ష్యంపై సుప్రీంకోర్టు పెదవి విరిచింది. గత 30 ఏళ్లలో ఇలాంటి లోపాలను చూడలేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా పోలీసుల తరఫున న్యాయవాదులపైనా కోర్టు అసహనం వ్యక్తం చేసింది. సోషల్ మీడియా తరహా వాదనలు ఇక్కడ చేయొద్దని హెచ్చరించింది. కోల్‌కతా ట్రైనీ వైద్యురాలిపై హత్యాచార ఘటనపై ఆందోళన చేస్తున్న వైద్యులను విధులకు హాజరుకావాలని సీజేఐ ఆదేశాలు జారీ చేశారు. డ్యూటీ చేస్తూనే ఆందోళన చేస్తున్నామని వైద్యుల సంఘాలు తెలిపాయి. విధులకు హాజరైనప్పటికీ క్యాజువల్ లీవ్ కట్ చేసి వేధిస్తున్నారని ట్రైనీ డాక్టర్లు సుప్రీంకోర్టుకు వెల్లడించారు. మొదట విధులకు హాజరుకావాలని సీజేఐ సూచించారు. నేషనల్ టాస్క్‌ఫోర్స్ లో రెసిడెంట్ డాక్టర్లను కూడా చేర్చాలని ట్రైనీ డాక్టర్లు పేర్కొన్నారు. రెసిడెంట్ డాక్టర్ల సమస్యలను ఎన్‌టీఎఫ్ వింటుందని సీజేఐ భరోసా ఇచ్చారు. కమిటీలో భాగస్వాములుగా ఉండడానికి, కమిటీ ఎదుట వాదన చెప్పడానికి తేడా ఉంటుందని న్యాయవాదులు వెల్లడించారు.

### తల్లిదండ్రులనూ తప్పుదారి పట్టించారు

కోల్‌కతా డాక్టర్ హత్యాచారం కేసులో సుప్రీంకోర్టుకు సీబీఐ సంచలన రిపోర్ట్‌ను వెలువరించింది. రేప్, మర్డర్ కేసును కప్పిపుచ్చే ప్రయత్నం చేశారని సీబీఐ తన రిపోర్టులో పేర్కొంది. తల్లిదండ్రులను సైతం తప్పుదారి పట్టించారని తెలిపింది. శవ దహనం తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని సీబీఐ పేర్కొంది. ఘటనా స్థలంలో ఆధారాలను ధ్వంసం చేశారని వెల్లడించింది. కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనపై సీబీఐ స్టేటస్‌కో రిపోర్టును కోర్టుకు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అందించారు. సీజేఐ డీవై చంద్ర చూడ్ ధర్మాసనం సీబీఐ రిపోర్టును పరిశీలించింది. లోకల్ పోలీసుల నుంచి సేకరించిన సమాచారంతో పాటు సీబీఐ సేకరించిన ఆధారాలను కోర్టుకు సొలిసిటర్ జనరల్ అందించారు. సీబీఐ అందజేసిన సీల్డ్ కవర్ స్టేటస్ రిపోర్ట్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం పరిశీలించింది. ఘటన జరిగిన 5వ రోజు దర్యాప్తు రిపోర్టు తమ చేతికి అందిందని కోర్టుకు సొలిసిటర్ జనరల్ తెలిపారు. అప్పటికే చాలావరకూ మార్చేశారని వెల్లడిరచారు. అయితే ప్రతి ఒక్కటీ వీడియోగ్రఫీ జరిగిందని బెంగాల్ ప్రభుత్వం తరుపున కపిల్ సిబల్ తెలిపారు. మృతదేహానికి అంత్యక్రియలు జరిగిన తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేశారని సొలిసిటర్ జనరల్ తెలిపారు. సీనియర్ వైద్యులు, సహచరులు ఒత్తిడి చేయడంతోనే వీడియోగ్రఫీ చేశారన్నారు. అంటే అక్కడ కవర్–అప్ ఏదో జరుగుతుందని వారంతా భావించారని సొలిసిటర్ జనరల్ వెల్లడించారు.

## తక్షణమే విధుల్లోకి రండి

- మీ ఆందోళనతో పేదలు నష్టపోకూడదు
- మీపై అధికారులు చర్యలు తీసుకోకుండా చూస్తాం
- వైద్యులకు సుప్రీంకోర్టు సూచన



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 22 :** ఆందోళన చేస్తున్న వైద్యులు విధులకు హాజరుకావాలని సూచన చేసింది సుప్రీంకోర్టు. మీ ఆందోళన కారణంగా పేదలు నష్టపోకూడదని, వెంటనే విదుల్లోకి రావాలని ఆదేశించింది. మీపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా చూస్తామని సీజేఐ ధర్మాసనం స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కోల్‌కతా డాక్టర్ హత్యాచార ఘటనపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. విచారణ జరువుతున్న సుప్రీంకోర్టు ధర్మాసనానికి స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసింది సీబీఐ. సీల్ కవర్‌లో రిపోర్ట్‌ను అందజేసింది. కేసు దర్యాప్తు పురోగతిని నివేదికలో ప్రస్తావించింది. ఇదిలా వుండగా ఆందోళన చేస్తున్న డాక్టర్లు విధులకు హాజరు కావాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. డ్యూటీ చేస్తూనే ఆందోళన చేస్తున్నామని వైద్య సంఘాలు తెలిపాయి. విధులకు హాజరైనప్పటికీ క్యాజువల్ లీవ్ కట్ చేసి వేధిస్తున్నారని వెల్లడించాయి. తొలుత విధులకు హాజరుకావాలని సూచించింది సీజేఐ ధర్మాసనం. వైద్యులు పని చేయకపోతే ప్రజా ఆరోగ్య వ్యవస్థ ఎలా నడుస్తుందని సూటిగా ప్రశ్నించింది. ఆసుపత్రుల్లో వసతులు ఏ విధంగా ఉంటాయో తాము అర్థం చేసుకోగలమన్నారు సీజేఐ. గతంలో ఓసారి మిత్రుడ్ని చూడ్డానికి వెళ్లి ఓ రాత్రి అక్కడే పడుకున్నానని, అక్కడి పరిస్థితులను కళ్లతో చూడాల్సి వచ్చిందన్నారు. నేషనల్ టాస్క్‌ఫోర్స్‌లో రెసిడెంట్ డాక్టర్లను చేర్చాలని ఆయా సంఘాలు కోరాయి. రెసిడెంట్ డాక్టర్ల సమస్యలను నేషనల్ టాస్క్‌ఫోర్స్ వింటుందని సీజేఐ భరోసా ఇచ్చారు. కమిటీలో భాగస్వాములుగా ఉండడానికి, కమిటీ ఎదుట వాదన చెప్పడానికి తేడా ఉంటుందన్నది డాక్టర్ల తరపు న్యాయవాదుల వెల్లడించారు. ఒక్కోసారి వైద్యుల డ్యూటీ 48 గంటల పాటు ఉంటుందన్నారు. ఈ స్థితిలో వైద్యుడి మానసిక, శారీరక స్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనివేళలు, వర్కింగ్ కండిషన్‌పై ఎన్టీఎఫ్ దృష్టి సారిస్తుందన్నారు. ఎన్టీఎఫ్‌లో ఉన్న వైద్యులు ఈ స్థితిని దాటి వచ్చినవారేనని, వర్కింగ్ కండిషన్స్, ఇతర సమస్యల గురించి తెలుసన్నారు. సీబీఐ సమర్పించిన స్టేటస్ రిపోర్ట్ పరిశీలించింది సుప్రీంకోర్టు. ఘటన జరిగిన ఐదో రోజు దర్యాప్తు మా చేతికి అందిందని సొలిసిటర్ జనరల్ వెల్లడించారు. అప్పటికే చాలావరకు మార్చేశారని వివరించారు. ప్రతి ఒక్కటీ వీడియోగ్రఫీ జరిగిందని, మృతదేహానికి అంత్యక్రియలు జరిగిన తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేశారని బెంగాల్ ప్రభుత్వం తరపు న్యాయవాది కపిల్ సిబాల్ తెలిపారు. సీనియర్ డాక్టర్లు, సహచరులు ఒత్తిడి చేయడంతో వీడియోగ్రఫీ చేశారని, అంటే అక్కడ కవరప్ ఏదో జరుగుతుందని వారంతా భావించారన్నారు.

www.prajanaava.in || హైదరాబాద్ శుక్రవారం, ఆగస్టు 23, 2024 || ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..




# భారత్, ఇంగ్లండ్ మధ్య
# 5 టెస్టుల సిరీస్

## షెడ్యూల్‌ను ప్రకటించిన బీసీసీఐ

ముంబై: భారత్ వర్సెస్ ఇంగ్లండ్ మధ్య జరగనున్న అయిదు టెస్టుల సిరీస్ షెడ్యూల్ విడుదలైంది. బీసీసీఐ, ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు గురువారం ఈ వివరాలను ప్రకటించాయి. వచ్చే ఏడాదిలో జూన్ 20న లీడ్స్ వేదికగా తొలి టెస్టు ప్రారంభం కానుంది. జులై 31న లండన్ వేదికగా చివరి టెస్టు ఆడనుంది. వచ్చే నెల నుంచి ఆగస్టు-2025 వరకు భారత్ మొత్తంగా 15 టెస్టులు ఆడనుంది. స్వదేశంలో బంగ్లాదేశ్‌తో రెండు టెస్టులు, న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్ ఆడనుంది. అనంతరం ఈ ఏడాది నవంబర్‌లో ఆస్ట్రేలియా పర్యటనలో, వచ్చే ఏడాది జూన్‌లో ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియా అయిదు టెస్టుల చొప్పున రెండు సిరీస్‌లు ఆడనుంది. ఇంగ్లండ్ పర్యటన ప్రారంభానికి ముందు వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ కూడా జరగనుంది. ఇంగ్లండ్ పర్యటనలో భారత్ టెస్టు సిరీస్ విజయం సాధించి 17 ఏళ్లు గడిచింది. చివరిగా 2007లో టీమిండియా విజయం సాధించింది. గత ఇంగ్లండ్ పర్యటనలో 2021లో అయిదు టెస్టుల సిరీస్‌ను 2-2తో సమం చేసింది. ఈ సిరీస్‌లో అయిదో టెస్టు ప్రారంభానికి కొన్ని గంటల ముందు వాయిదా పడిన విషయం తెలిసిందే. అప్పటికీ భారత్ 2-1తో ఆధిక్యంలో ఉంది. రీషెడ్యూల్‌లో దాదాపు ఏడాది తర్వాత ఆడిన చివరి టెస్టులో భారత్ ఓటమిపాలై సిరీస్‌ను డ్రాగా ముగించింది. కాగా, వచ్చే ఏడాదిలో జరగనున్న ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌తో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్-4 ప్రారంభం కానుంది.

**భారత్ వర్సెస్ ఇంగ్లండ్ షెడ్యూల్ ఇదే..**

- తొలి టెస్టు- జూన్ 20 నుంచి 24, వేదిక: లీడ్స్
- రెండో టెస్టు - జులై 2 నుంచి 6, వేదిక: బర్మింగ్‌హామ్
- మూడో టెస్టు - 10 నుంచి 14, వేదిక: లండన్
- నాలుగో టెస్టు - జులై 23 నుంచి 27, వేదిక: మాంచెస్టర్
- ఐదో టెస్టు - జులై 31 నుంచి ఆగస్ట్ 4, వేదిక: లండన్




స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ నూతన లోగోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. 'జీవితం కోసం క్రీడలు' అనే నినాదంతో రూపుదిద్దుకున్న శాట్ కొత్త లోగో, డిజైన్ స్ఫూర్తిమంతంగా ఉందని సీఎం అభినందించారు. డా. బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన శాట్ లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, శాట్ చైర్మన్ శివసేనా రెడ్డి, శాట్ ఎండీ సోనీ బాలా దేవి పాల్గొన్నారు.

– హైదరాబాద్ స్పోర్ట్స్, ప్రజానావ



ఫ్రాన్స్ లో జరగనున్న అంతర్జాతీయ సైక్లింగ్ ఛాంపియన్ షిప్ లో పాల్గొనే భారత జట్టు కోచ్ దత్తాత్రేయను తెలంగాణ స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి గురువారం సన్మానించారు. ఈ చిత్రంలో రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే.జగదీశ్ యాదవ్, రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, రాష్ట్ర డిగ్రీ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా.ఏ. బాలరాజ్, తెలంగాణ యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మనోహర్, తెలంగాణ జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు డా. బి. లక్ష్మయ్యలు ఉన్నారు.

– హైదరాబాద్ స్పోర్ట్స్, ప్రజానావ




## ఆ రెండు ట్రోఫీలు
# సాధిస్తాం
## బీసీసీఐ కార్యదర్శి జైషా

**ముంబై:** రానున్న రోజుల్లో రెండు మెగా టోర్నమెంట్లలో ట్రోఫీలు సాధించడమే లక్షంగా ముందుకు సాగుతున్నట్టు భారత క్రికెట్ బోర్డు కార్యదర్శి జైషా పేర్కొన్నారు. రోహిత్ శర్మ సారథ్యంలో టీమిండియా ఇప్పటికే టీ20 ప్రపంచకప్‌ను గెలుచుకుందని జైషా తెలిపారు. సియెట్ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న జై షా ఈ విషయాన్ని వెల్లడించారు. వెస్టిండీస్, అమెరికాలు ఆతిథ్యం ఇచ్చిన పొట్టి ప్రపంచకప్‌లో భారత్ అసాధారణ ఆటతో ట్రోఫీని సొంతం చేసుకుందన్నారు. భారత్ విజయంలో సమష్టి కృషి దాగివుందన్నారు. త్వరలో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ, ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లలో కూడా భారత్ విజేతగా నిలువడం ఖాయమని జైషా జోస్యం చెప్పారు. రోహిత్ సారథ్యంలో టీమిండియా ఈ రెండు మెగా టోర్నీలు గెలుస్తుందనే నమ్మకం తనకుందన్నారు. జట్టులో ప్రతిభావంతులైన ఆటగాళ్లకు కొదవలేదన్నారు. ఎలాంటి జట్టునైనా ఓడించే సత్తా భారత్‌కు ఉందన్నారు. ఇలాంటి స్థితిలో ఈ రెండు మెగా టోర్నీల్లో విజయం సాధించడం టీమిండియాకు కష్టమేమీ కాదని జైషా అభిప్రాయపడ్డారు.

# సింపుల్ ప్లాన్‌తో టీ20 వరల్డ్ కప్ గెలిచాం
## రాహుల్ ద్రవిడ్



ముంబై: 2023 వన్డే వరల్డ్ కప్ ఆద్యంతం విజయాలతో హోరెత్తించిన భారత్ తుదిమెట్టుపై బోల్తాపడింది. ఆస్ట్రేలియాతో జరిగిన ఫైనల్‌లో ఓటమిపాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. అయితే వన్డే మెగా సమరంలో ఓటమి బాధను దిగమింగి, కొన్ని నెలల్లోనే టీ20 వరల్డ్ కప్ కోసం రోహిత్ సేన రెట్టింపు కసితో బరిలోకి దిగింది. టీ20 ఫార్మాట్‌లో టీమిండియా విశ్వవిజేతగా నిలిచింది. అయితే వన్డే వరల్డ్ కప్, టీ20 వరల్డ్ కప్‌కు చేసిన ప్రణాళికల గురించి రాహుల్ ద్రవిడ్ మాట్లాడాడు. భిన్నంగా ఏదీ ప్రయత్నించలేదని, సింపుల్ ప్లాన్‌తో బరిలోకి దిగామని వివరించాడు. సియెట్ అవార్డుల ప్రదానోత్సవంలో జీవితకాల సాఫల్య పురస్కారాన్ని అందుకున్న ద్రవిడ్ ఆసక్తిర వ్యాఖ్యలు చేశాడు. టీ20 వరల్డ్ కప్ అనంతరం ద్రవిడ్ భారత జట్టు కోచ్ బాధ్యతల నుంచి తప్పుకున్న విషయం తెలిసిందే. "నిజాయతీగా చెప్పాలంటే.. టీ20 వరల్డ్ కప్ కోసం భిన్నంగా ఏదీ ప్రయత్నించలేదు. వన్డే వరల్డ్ కప్‌లో మేం అద్భుతంగా ఆడాం. రోహిత్, జట్టు సభ్యు లంతా గొప్పగా ఆడారు. ఆ మెగాటోర్నీలో మా ప్రయాణం గొప్పగానే సాగింది. వరు సగా 10 మ్యాచ్‌ల్లో విజయం సాధించి ఆధి పత్యం చెలాయించాలని, దానికి తగ్గట్లుగా ఆడాలని భావించాం" "వన్డే వరల్డ్ కప్ ప్లాన్‌ను పొట్టి కప్‌లో మార్చాలనుకోలేదు. సహాయక సిబ్బంది, జట్టు సమావేశాల్లోనూ ఉమ్మడి అభిప్రాయమే వెల్లడైంది. ఎలాంటి మార్పులు వద్దు, చేయాలనుకున్నది సరిగ్గా చేద్దాం అని నిర్ణయించుకున్నాం. అదే ఎనర్జీతో, అదే ఉత్సాహంతో ఆడాలనుకు న్నాం. ఇక ఆ రోజు కొంచెం అదృష్టం కూడా కలిగి ఉండాలనుకున్నాం" అని రాహుల్ ద్రవిడ్ పేర్కొన్నాడు. భారత్‌లో జరిగిన వరల్డ్ కప్‌లో ఆటగాడిగా భాగస్వామ్యం కాలేకపోయానని, కానీ కోచ్‌గా పనిచేశానని, ప్రజల నుంచి గొప్ప ప్రేమను పొందానని ద్రవిడ్ అన్నాడు.

WANTED

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్ / జిల్లా ఇంచార్జీలు కావలెను




కరీంనగర్, జగిత్యాల, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, జనగామ, మహబూబాబాద్, సంగారెడ్డి, సూర్యాపేట, జోగులాంబ గద్వాల

అనతికాలంలో తెలుగు రాష్ట్రాల్లో సంచలన కథనాలు అందిస్తూ విశేష ప్రజాదరణ పొందిన 'ప్రజానావ' తెలుగు దినపత్రిక లో పనిచేయుటకు అన్ని జిల్లాల నుంచి స్టాఫ్ రిపోర్టర్/జిల్లా ఇన్‌చార్జీలను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

సంప్రదించాల్సిన నెంబర్లు:
8185093931, 96766 67020, 72888 25681

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం

త్వరలో 'ప్రజానావ' సంస్థ ఆధ్వర్యంలో జర్నలిజం యందు శిక్షణ తరగతులు నిర్వహించబడును.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657